ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 09, డిసెంబర్ 2023 16 పేజీలు







# నేడు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

ముందుగా రెండు గ్యారెంటీలు అమలు

మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి




2 లో..


# అయోధ్య నుంచి భద్రాద్రి రామయ్య సన్నిధికి చేరిన తలంబ్రాలు


2వ పేజీలో...













9వ పేజీలో...


## విద్య ఏకీకృత డాటాను పూరించే ప్రక్రియను చేపట్టాలి

విద్యాశాఖ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్




# అయోధ్య నుంచి భద్రాద్రి రామయ్య సన్నిధికి చేరిన తలంబ్రాలు




**భద్రాచలం, ప్రభాతవార్త:**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన తలంబ్రాలతో శుక్రవారం భద్రాచలంలో శోభాయాత్ర నిర్వహించారు. వీరికి భద్రాచలం బీజేపీ నాయకులు స్వాగతం పలికారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో తలంబ్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి హిందువుకు అయోధ్య తలంబ్రాలు చేరాలనే యజ్ఞంలో భాగంగా విశ్వహిందూ పరిషత్ వారు తలంబ్రాలను త్వరలో పంపిణీ చేయనున్నారు.

ఈ శోభాయాత్రలో జిల్లా సంఘటనా కార్యదర్శి గడదేశి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి గంగాధరి సీత, అర్చకపు రోహిత్, ప్రాంత సహ ప్రముఖ్ ఒరుగంటి సురేష్, కాకరాల శ్రీనివాస్ శర్మ, పవన్ కుమార్, కోలాటం పుల్లారెడ్డి, భద్రాచలం నగర కార్యదర్శి సిద్దార్థ, తిరుపతిరావు, భజరంగ్ దళ్ నుండి జల్లి వెంకట్, నాగేశ్వరరావు, రామాన్జి, పిచ్చయ్య నాయుడు, శరత్, అరవ ప్రసాద్, ఆశ్రిత్‌లు ఉండగా వారికి స్వాగతం పలికిన వారిలో బీజేపీ పార్టీ నుండి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా,

జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం






**ఖమ్మం, ప్రభాతవార్త**

ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రజలకు ఇచ్చిన మాటను అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందనడానికి గ్యారెంటీల అమలే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ప్రజల ఆశలను వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టిసారించారు. ముందుగా మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ గ్యారెంటీల అమలుకు సంబంధించిన ఫైల్స్‌పై ముఖ్యమంత్రి సంతకాలు కూడా చేశారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను కూడా 100 రోజుల్లోపు అమలు చేసేలా ప్రణాళికను రూపొందిస్తున్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఏర్పాటు చేసిన కేబినెట్ సమావేశంలో ముందుగా రెండు గ్యారెంటీలను నేటి నుండి అమలు చేసేలా చర్యలు చేపట్టారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా నేటి నుండి మహిళలు ఆర్‌టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలతో పాటు మహిళలు కూడా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. టిఎస్ ఆర్‌టిసి ఉన్నతాధికారులు కూడా ఆయా డిపో మేనేజర్లకు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించవచ్చు. నేటి మధ్యాహ్నం మహాలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఆ తరువాత మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని, అమలును స్వాగతిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆరోగ్యశ్రీ వైద్య చికిత్స పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే హామీ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల వరకు వివిధ వ్యాధులకు ఉచితంగా చికిత్సలు చేయించుకునే అవకాశాన్ని ఈ పథకం ద్వారా కల్పిస్తుంది. ఎంతో మంది పేదలు కార్పోరేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రూ. 10 లక్షల వరకు ఉచితంగా వైద్య చికిత్సలు ఆరోగ్యశ్రీ కింద చేయించుకునేలా వీలు కల్పించడం వారికి ఎంతగానో ప్రయోజనం కలగనుంది. ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. దీంతో రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలు కూడా ప్రజలకు వర్తింపజేసేలా చర్యలు చేపట్టడంతో మరింత ప్రయోజనం కలగనుంది. కాగా వివిధ నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారు నేడు ప్రమాణ సీ్వకారం చేయనున్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలను నేడు ప్రారంభించి ముందుగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ సీ్వకారం చేయించేలా సన్నాహాలు జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా కొత్త ప్రభుత్వం ముందుకు సాగుతుండడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

### ఎంపిడిఓ చంద్రశేఖర్

పినపాక, డిసెంబర్ 08, ప్రభాతవార్త



ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ పోస్టుల్లో ఎంపికకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంపిడిఓ చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ ప్రదీప్ జైన్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కనీస అర్హత పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన గిరిజన అభ్యర్థులు శిక్షణకు అర్హులని వివరించారు. డిసెంబర్ 12 లక్షల లోపు అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, వీలు కాని అభ్యర్థులు ఖమ్మం, భద్రాచలం, ఇల్లందు వైటిసిలను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలోని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మాజీమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన గందె కల్పన నవీన్

*పోచమ్మ మైదాన్, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ శుక్రవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అదించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన హరీష్ రావుకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్‌లోని సమస్యలు పలు కీలక అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. కార్పొరేటర్‌తో పాటు తెలంగాణఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్, డివిజన్ ముఖ్య నాయకులు డి.సీతారాం పాల్గొన్నారు.

## యావత్ మానవాళికి క్రీడలు ఎంతో అవసరం

**- తెలంగాణ ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

క్రీడలు యావత్ మానవళికి ఎంతో అవసరమని తద్వారా శారీరక దారుద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలంగాణ ఖోఖో సంఘం అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా నందిపేట్ నందు జరుగుతున్న 42వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రీడలు యావత్ మానవళికి ఎంతో అవసరమని, సర్వరోగ నివారిని అన్నారు. క్రీడలు శరీరక, మాసనిక దృడత్వాన్ని పెంపొంది స్తాయని, ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యార్థులు అందరు కూడా కేవలం మొబైల్ ఫోన్లో మాత్రమే ఆడుతున్నారు. దానివల్ల శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయి తప్ప వాటి వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి వారి పిల్లలను క్రీడలలో ప్రోత్స హించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పరిషతన చైర్మన్ విట్టల్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ తెలంగాణకు ఖోఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, జిల్లా ఖోఖో సంఘం అధ్యక్ష కార్యదర్శులు, భూమారెడ్డి, అతికులా, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, రాష్ట్ర ఖోఖో సంఘం బాధ్యులు, జిల్లా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తుడుందెబ్బ ములుగు జిల్లా నూతన జిల్లా అధ్యక్షుడిగా కుర్సం రవి దొర

*ఏటూరునాగారం రూరల్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో గిరిజన భవన్‌లో ఆదివాసీ హక్కులు పోరాట సమితి, తుడుందెబ్బ అనుబంధ సంఘం ఆదివాసీ ఉద్యోగుల సంఘ(తుడుందెబ్బ) నూతన అధ్యక్షులుగా కుర్సం రవి దొరని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లాలో 5వ షెడ్యూల్ భూభాగంలో ఉన్న అన్ని ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్‌లో పని చేసే ఆదివాసీ ఉద్యోగుల సమస్యలపై పనిచేస్తుందని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అన్ని శాఖల ఉద్యోగుల సమస్యలుపై ఎప్పటికి అప్పుడు స్పందించి, ఉద్యోగుల సమస్యల సాధనకై ఆదివాసీ ఉద్యోగుల సంఘం, తుడుందెబ్బ పని చేస్తుందని, నూతన ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కుర్సం రవి దొరకీ తుడెందెబ్బ, విద్యార్థి, మహిళా, ఏటీఎఫ్ సంఘాల నాయకులు తదితరులు అభినందనలు తెలిపారు.

# రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలి

**అందరూ కలిసి మెలసి జీవించాలి**
**ఘర్షణలతో సమస్యలు తెచ్చుకోవద్దు**
**ఆర్డీవో గణేష్, ఏసిపి బస్వా రెడ్డి**

కామేపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) : ఘర్షణలతో సమస్యలను తెచ్చుకోవద్దని రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అందరూ కలిసి మెలసి జీవించాలని ఖమ్మం ఆర్ డి ఓ గణేష్, ఖమ్మం రూరల్ ఏసిపి బస్వా రెడ్డి పిలుపునిచ్చారు.ఇటీవల కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఘర్షణలకు పాలు పడ్డ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం కామేపల్లి పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షణిక ఆవేశం కోసం తమ తమ నిండు జీవితాలను సర్వ నాశనం చేసుకోవద్దని తమతమ కుటుంబాలను వీధిన పడేయొద్దని కోరారు.పలు కేసుల్లో దోషులుగా ఉంటే వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని ప్రతి చిన్న కేస్‌లో కూడా వారు సమాజం ముందు దోషులుగా నిలవాల్సి వస్తుందని అన్నారు.ఘర్షణకు పాల్పడేవారు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా పలు రకాల ఇబ్బందులకు గురవుతారని వెల్లడించారు.ఈ ప్రభావం తమ పిల్లలపై పడుతుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా గ్రామంలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి పోలీసులకు, అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుపతి రెడ్డి,కామేపల్లి తహసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## నేరాలు-దారుణాలు

### పామాయిల్ ట్యాంకర్ బోల్తా.తప్పిన ప్రమాదం



దమ్మపేట రూరల్,డిశంబర్ 08 (ప్రభాతవార్త) : అశ్వారావుపేట వైపునుండి సత్తుపల్లి వైపు వెళుతున్న పామాయిల్ క్రూడాయిల్ ట్యాంకర్ అచ్యుతాపురం సమీపంలో రోడ్డు ప్రక్కన పల్టీకొట్టింది. గురువారం రాత్రి సమయంలో అధుపుతప్పి పూర్తిగా తలక్రిందులుగా ట్యాంకర్ పల్టీకొట్టిందని స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని, సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఆంధ్రా ప్రాంతంలోని పామాయిల్ ఫ్యాక్టరీనుండి హైదరాబాద్ వైపుకు క్రూడాయిల్ తీసుకువెళుతుండగా ఈ ఘటన జరిగినట్లు ట్యాంకర్ క్లీనర్ తెలిపారు. శుక్రవారం జెసిబి సహకారంతో ట్యాంకర్‌ను తీయడంతో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు పాటించారు.

### మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ నాయకులు





దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 08, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాదులోని వారి నివాసంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అలపాటి రామచంద్ర ప్రసాద్, కెవి. సత్యనారాయణ, అడపా రాంబాబు, మన్యం అప్పారావు, చినశెట్టి యుగేంధర్, .జెట్టి, కక్కిరాల రమేష్, చామర్తి గోపి శాస్త్రి ఉన్నారు.

### కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ లైన్ లో మరమ్మతులు
### నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

కామేపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) : కామేపల్లి మండలం కొత్త లింగాల 33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లైన్ లో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మరమ్మత్తు పనులను నిర్వహిస్తున్నందున విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.మరమ్మతుల కారణంగా కొత్త లింగాల సబ్ స్టేషన్ పరిధిలో పండితాపురం ఫీడర్, కొత్త లింగాల ఫీడర్, గోవింద్రాల, పాత లింగాల ఫీడర్ల పరిధిలోని పండితాపురం, అబ్బాస్ పురం, కొత్త లింగాల, పాత లింగాల, గోవింద్రాల, గోవింద్రాల బంజర గ్రామాలలో ఇండ్లకు, వ్యవసాయ బావులకు సంబంధించిన కరెంటు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, రైతులు, ప్రజలు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

### అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన డిఆర్‌డివో



కామేపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త) : కామేపల్లి మండల పరిధిలోని కొమ్మినేపల్లి, కొత్త లింగాల, పాత లింగాల, జాస్తిపల్లి పంచాయతీల్లో అంగన్వాడి కేంద్రాలను డిఆర్‌డిఓ ఎం. విద్యాచందన,డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సుమ, ఎంపీడీవో కే.విజయభాస్కర్ రెడ్డి, ఏపీవో ఏ.శ్రీరాణి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నిర్మిస్తున్న టాయిలెట్ల నిర్మాణ పనులను పరిశీలించారు.పలు సలహాలు,సూచనలు చేశారు.వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ, భార్గవి, పి.మోహన్, డి.రమేష్, ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొంగులేటిని అభినందించిన శ్రీ చరణ్ రెడ్డి



కామేపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్ లోని వారి నివాసం జుబ్లీహిల్స్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి చరణ్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.సీఎం రేవంత్ క్యాబినెట్‌లో రాష్ట్ర మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియమితులు కావడం అభినందనీయమన్నారు.ఇలాంటి పదవులు ఎన్నో మరెన్నో అందుకోవాలని ప్రజలకు మరింత సేవలు అందించి మన మన్ననలను పొందాలని ఆకాంక్షించారు.

### తుమ్మలను, పాయంను కలిసిన కాంగ్రెస్ నాయకులు





బూర్గంపహాడ్ (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర మంత్రి ఖమ్మం శాసనసభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును శుక్రవారం మండలానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాదులోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బుకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్ట విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు భజన ప్రసాద్, దేగల రాజు యాదవ్, శనగ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### విజయవంతంగా సూపర్ స్టూడెంట్ ఎంపికలు



భద్రాచలం (ప్రభాతవార్త): భద్రాచలం గిరిజన గురుకుల విద్యా సంస్థ ప్రాంగణంలో శుక్రవారం తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాలు ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల సూపర్ స్టూడెంట్ ఎంపికలు విజయవంతంగా నిర్వహించారు. ఐటీడీఏ ఏపీఓ జనరల్, ఇన్చార్జ్ ఆర్‌సిఓ హెచ్.డేవిడ్‌రాజు ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కాంపిటీషన్‌లో రెండు జిల్లాల నుంచి 12 ఇన్స్టిట్యూషన్ల పాఠశాలలు, 7 కళాశాలల నుంచి మొత్తం 20 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికల్లో పాఠశాల విభాగం నుంచి ఏ.అశ్విన్, ప్రతిభా కళాశాల ఖమ్మం(ప్రథమస్థానం), ఆర్.మౌనిక గిరిజన గురుకుల పాఠశాల భద్రాచలం( ద్వితీయ స్థానం), కాలేజీ విభాగం నుంచి నందిని, గిరిజన గురుకుల కళాశాల అంకంపాలెం(ప్రథమస్థానం), బి.జమున గిరిజన గురుకుల బాలికల కళాశాల భద్రాచలం(ద్వితీయ స్థానం) సాధించారు. ఈ ఎంపికల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన నలుగురు విద్యార్థులు జనవరి మాసంలో మన టీవీ ప్రత్యక్ష ప్రసారంలో పాఠాలు బోధించనున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారిగా నూతనంగాబాధ్యతలు స్వీకరించిన టి.వెంకటేశ్వరరాజు పాల్గొనగా టి.హరిసింగ్(ప్రిన్సిపాల్ కృష్ణసాగర్), బి.అరుణ కుమారి(ప్రిన్సిపాల్ సుదిమల్ల), ఏం.దేవదాసు(ప్రిన్సిపాల్ గిరిజన గురుకులం భద్రాచలం) ఆధ్వర్యంలో జరిగాయి. 8 మంది టీచర్స్, లెక్చరర్స్ ఈ సూపర్‌స్టూడెంట్ ఎంపికలో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

### నగదు, బంగారు ఉంగరాలు చోరీ

నేలకొండపల్లి, డిసెంబర్ 8 (ప్రభాతవార్త): కొత్తకొత్తూరు గ్రామంకు చెందిన పేరాల చలమారావు అనే వ్యక్తి ఇంట్లో గుర్తుతెలియని దొంగలు తలుపుల తాళ్ళం పగులగొట్టి రూ.20వేలు నగదు, రూ.60వేలు విలువ గల రెండు బంగారు ఉంగరాలు చోరికి పాల్పడ్డారు. శుక్రవారం ౼ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పేరాల చలమారావు తన భార్యతో కల్సి గురువారం ఉదయం సూర్యాపేటకు వెళ్తూ ఇంటికి తాళ్ళం వేసి వెళ్ళినట్లు పోలీసులు చెప్పారు. శుక్రవారం ఉదయం పని మనిషి ఇంటి పనులు చేసేందుకు వెళ్ళగా ఇంటి తాళ్ళం పగులగొట్టి ఉన్నట్లు చూసి ఇంటి యజమాని పేరాల చలమారావుకు ఫోన్ ద్వార సమాచారం చెప్పారు. పేరాల చలమారావు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లోని వస్తువులు అన్నీ చిందర వందరగా పడేసి ఉన్నాయని, బీరువా తాళ్ళం పగులగొట్టి అందులోని రూ.20వేలు నగదు, రూ.60వేలు విలువ గల రెండు బంగారు ఉంగరాలు గుర్తు తెలియని దొంగలు చోరికి పాల్పడినట్లు గుర్తించాడు. దీంతో బాధితుడు పేరాల చలమారావు నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితుడు పేరాల చలమారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేలకొండపల్లి ఎస్సై బి.సతీష్ తెలిపారు.

### ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

చుంచుపల్లి, డిసెంబర్ 8 - (ప్రభాతవార్త): మండలంలోని చుంచుపల్లి తండాలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు చుంచుపల్లి తండాలో పేకాట ఆడుతున్న సమాచారంతో పోలీసులు దాడులు చేసి బానోత్ మోతిలాల్, కున్సోత్ కోటి, గుగులోత్ కర్ణ, ధరావత్ అశోక్, ధరావత్ వినోద్‌కుమార్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.9 వేలు, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు పరారైనట్లు తెలిపారు. కేసు విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి నగర సంకీర్తన

**-మేళతాళాలతో స్వామి వారి ఊరేగింపు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో అప్పయ్యస్వామి దీక్షాపరులు నగర సంకీర్తన పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన 108 మంది అయ్యప్ప దీక్షాపరులచే బ్రహ్మముహూర్తాన మేళతాళాల నడుమ లక్ష్మీనగరం పురవీధుల్లో అయ్యప్పస్వామిని ఊరేగిస్తూ నగర సంకీర్తనలు ఆలపించారు. గురుస్వాములు అయిన జీరి సత్యనారాయణ, కూదోట శ్రీనుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి శరణుఘోషతో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళగా మహిళలు నిండుబిందెలతో ఎదురు వచ్చి స్వామి వారికి పండ్లు సమర్పించారు. మంగళహారుతులతో స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్పస్వామికి అభిషేకాలు, పడిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనేకమంది





భక్తులు ఈ పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాకి భాస్కర్, వేముల శ్రీను, గోసుల వెంకటేశ్వరరావు, పంపన పవన్, పతివాడ జగదీష్, గ్రామపెద్దలు శిరపు వీర్రాజు, గుడ్ల తాతారావు, దల్లి హరిబాబు, గుడ్ల సుధాకర్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీభూనీల సమేత సంకటహర వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామి వారి ఉత్సవ విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. గురువారం సాయంత్రం నుండి ఆలయం వద్ద విశ్వక్సేన, పుణ్యాహవచనం, కళస్థాపన హోమం, నారాయణ స్వార్తిహోమం, జలాధివాసం, క్షీరాభివాసం, పుష్పాధివాసం, ధనాదివాసం, ధాన్యాధివాసం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన సేవా కాలం, బాలబోగ





నివేదన, స్వామివారికి విశేష పంచామృతాభిషేకాలు, శాంతి కళ్యాణం నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. వేదపండితులు కృష్ణమూర్తి, ఆరుట్ల రాజాగోపాలాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన వాకచర్ల వీరవెంకటరావు, లక్ష్మీదంపతులు, చర్ల వాస్తవ్యులు అనంత శ్రీనివాస్, ప్రతిమ దంపతులు ఉత్సవ విగ్రహాన్ని వితరణ చేశారు. ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు ఉత్సవ విగ్రహ ఆవిష్కరణ, కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ గ్రామంలో బైరాగులపాడు గ్రామపెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి: కారం పుల్లయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం ప్రభావంతో ఇటీవల తీవ్రంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం పౌలూరుపేట, భీమవరం గ్రామంలో సీపీయం పార్టీ బృందం తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ఆరుగాలం కష్టపడి పండించి పంటలు చేతికి అందివచ్చిన తరుణంలో వరి,పత్తి, మిర్చి అపరాలు తుఫాన్ ప్రభావం వల్ల నీటిలో మునిగాయని, దీంతోరైతులకు తీవ్ర నష్టం కలిగిందని, నష్టపోయిన రైతులను కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని



ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలని, తక్షణమే సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సరియం ప్రసాద్, ఉబ్బా భద్రయ్య, సరియం సీతారామయ్య, మచ్చా చిన్నమారయ్య, సోయం సోగారావు, కొమరం చంటి, మారయ్య, రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

# 26 నుంచి నెహ్రూ కప్ అంతర్రాష్ట క్రికెట్ పోటీలు

**-నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నెహ్రు కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగిలు తెలిపారు. భద్రాచలంలో శుక్రవారం జరిగిన సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణకు సంబంధించిన పలు వివరాలను వారు వెల్లడించారు. 1994 నుంచి ఈ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించటం జరుగుతోందని, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నెహ్రూ కప్‌కు మంచి ఆదరణ లభించిందని తెలిపారు. ఈ ఏడాది నెహ్రూ కప్ అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లను చేస్తున్నట్లు వెల్లడించారు. టోర్నీలో విజేతకు, రన్నర్స్‌కు నగదు బహుమతితో పాటు ట్రోఫీలు అందజేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రికెట్ జట్లు తమ తమ టీం ఎంట్రీలను డిసెంబర్ 15వ తేదీలోగా కన్వీనర్ ఎస్కే సలీం భద్రాచలం అబ్బాస్ ఫుట్ వేర్ 9440101108 సెల్ నెంబర్‌కు పంపించాలని వారు సూచించారు. ఈ



సమావేశంలో నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కన్వీనర్ ఎస్‌కే.సలీం, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం(సిద్ధు), సహాయ కార్యదర్శి బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో సంబురాలు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుని ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పలువురు మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా దుమ్ముగూడెం మండలం పెద్దకమలాపురం గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందరికి న్యాయం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద బడుగు, ,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకమలాపురం గ్రామపంచాయతీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మారయ్య, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాల రీజనల్ కో.ఆర్డినేటర్‌గా టీ.వెంకటేశ్వరరాజు



*భద్రాచలం ప్రభాతవార్త:*

ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన గురుకుల విద్యాలయాల రీజనల్ కోఆర్డినేటర్‌గా టి.వెంకటేశ్వరరాజు నియమితులయ్యారు. ములుగు జిల్లా ఏటూరునాగారం గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సీనియర్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తూ పదోన్నతిపై భద్రాచలం ఐటీడీఏలో ఆర్‌సిఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఆ విభాగం సెక్రటరీ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, తన యొక్క విధులలో జాయిన్ అయినానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, గురుకులం ప్రిన్సిపాల్ దేవదాసు, గురుకులం ఆఫీస్ ఏవో నరేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి మందిరంలో సాయి సత్య వ్రతములు

*భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో శుక్రవారం కార్తీక మాసం సందర్భంగా ఉచిత సామూహిక సాయి సత్య వ్రతములు జరిగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీ ఆయిబాబా వారి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు చెన్నోజు మనస్ఫూర్తి శుభాకాంక్షలు

**మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు**
**బొకే అందించి శుభాకాంక్షలు తెలిపిన వెంకటాపూర్**
**మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**

**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచి సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై భారీ మెజార్టీతో గెలుపొంది, రేవంత్ రెడ్డి కేబినెట్‌లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి దక్కించుకొని ప్రమాణ స్వీకారం చేసిన సీతక్కను వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ హైదరాబాద్‌లోని మినిష్టర్స్ క్వార్టర్స్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్ఛం అందించి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన సీతక్క, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగా నియామకం కావడం ములుగు నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన తెలిపారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద ఆదివాసీ గిరిజనులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సీతక్క పాటుపడుతుందని, ఇప్పటి నుండి ములుగు ప్రజల కష్టాలు కడతేరినట్లేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, లక్ష్మీదేవిపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎండీ. వసీం, గ్రామ కమిటీ



వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముడిగె రవి కుమార్, సీనియర్ నాయకులు సల్పాల రవి, లోకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## వెంకటయ్యని సన్మానించిన తెదేపా నాయకులు

*చింతకాని,డిసెంబర్ 08, ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్యని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ శుక్రవారం నాగులవంచ వెంకటయ్య నివాసంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పారుపల్లి సురేష్ మాట్లాడుతూ అంబటి వెంకటయ్య చేసిన సేవలు అమూల్యమైనవని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కొనియాడారు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శాలువా సత్కరించి మెమొంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఏటుకూరి రవి, నాయకులు కంచర్ల తిరుపయ్య, మేడా వెంకటేశ్వర్లు తోటకూరి శ్రీనివాసరావు, జల్లా కామేశ్వరరావు, జల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రలు పరిశీలన



*చింతకాని,డిసెంబర్ 08, ప్రభాతవార్త :*

మండలంలో వందనం పాతర్లపాడు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల తో వాటిలో నిర్మించిన టాయిలెట్స్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించడం జరిగినది... వీటి వినియోగంపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేలూరి శ్రీనివాసరావు ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ అదనపు ప్రోగ్రాం అధికారి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అధికారులు సర్పంచులు కోరుపల్లి సునీత కాంద్ర పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత అగ్నివీర్, అగ్నిపథ్ ను సద్వినియోగం చేసుకోవాలి



**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** టిఎస్ఆర్ఎస్ బండారుపల్లి గురుకులం, టిటిడబ్ల్యుఆర్ఎస్ ఇంచర్ల, కెజిబివి ములుగు, టిఎస్ మోడల్ స్కూల్ ములుగు పాఠశాలల్లో శుక్రవారం సీనియర్ నాన్ కమీషన్డ్ ఆఫీసర్ రాజేశ్, నాన్ కమీషన్డ్ ఆఫీసర్ మిశ్రా ఆధ్వర్యంలో ఇండియన్ ఏయిర్ఫోర్స్ లో ఉద్యోగావకాశాలు, అగ్నివీర్, అగ్నిపథ్ పథకాల గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో జాయిన్ కావాలని సూచించారు. యువకులు దేశ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జి. పాణిని, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కుమార స్వామి, విద్యాశాఖ కో ఆర్డినేటర్లు అర్షం రాజు, సాంబయ్య, వైస్ ప్రిన్సిపాల్ విజేందర్, డిసిఈబి సహాయ కార్యదర్శి యాసం విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతిని పకడ్బందీగా అమలు చేయాలి

**ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ ఉన్నతి పాఠశాలల్లో ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిఎస్ఆర్ఈఐఎస్ స్టేట్ సెక్రటరీ రమణ కుమార్ అన్నారు. జిల్లాలోని టిఎస్ఆర్ఎస్ బండారుపల్లి, టిఎస్ఎంఎస్ జవహర్ నగర్ పాఠశాలలను స్టేట్ సెక్రటరీ రమణ కుమార్, ఆర్జెడి వరంగల్ సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లో ఉన్నతి అమలు తీరును, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. ప్రతి తరగతిని, ఉపాధ్యాయుల తరగతి గది బోధనను, విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నతి సోపానాలను పాటించాలని, ప్రధానోపాధ్యాయు లు విధిగా ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడి తరగతి గది పరిశీలన చేయాలని, వాటిని స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి నెల 27 వ తేదీ లోగా ఉన్నతిపై నెలవారి రివ్యూ ఉపాధ్యాయుల సమావేశంలో చర్చించాలని తెలిపారు. బోధనలో టిఎల్ఎం, సాంకేతిక పరికరాలను, ఐఎఫ్‌పి పానెల్స్ నివియోగిస్తూ కృత్యాధార బోధన చేసే ప్రయత్నం చేయాలని తెలిపారు.

## మంత్రులు తుమ్మల,పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే రాఘమయి

*సత్తుపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో క్యాబినేట్ మంత్రులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారులశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వంలో నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాధ పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, తోట గణేష్, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు తదితరులు ఉన్నారు.

### నేడు ఎమ్మెల్యేగా మట్టా ప్రమాణ స్వీకారం :



సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన డా. మట్టా రాఘమయి దయానంద్ శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఇప్పటికే ఎమ్మెల్యే రాఘమయి హైదరాబాదు చేరుకున్నారు. ఆమెతో పాటు నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రముఖులు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హైదరాబాదు తరలివెళ్లారు.

## కడియం శ్రీహరి అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**రఘునాథపల్లి, డిసెంబరు 7 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కడియం శ్రీహరి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సార్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన శుభసందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కడియం శ్రీహరిపై మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఎమ్మెల్యే అయ్యావన్న సంగతి మరిచి నోటికి వచ్చిన విధంగా కడియం మాట్లాడడం సరికాదన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన అందించడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం అని, కడయిం శ్రీహరిలా వెన్నుపోటురాజకీయాలు చేస్తూ పూటకో పార్టీ మారే శ్రీహరి ఇలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న నీచ సంస్కృతికి తెరలేపింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. అయినా కూడా తాము ఏనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయలేదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీపట్ల నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఎమ్మెల్యే




## కొత్తప్రభుత్వం ఏర్పాటు పట్ల టీఎన్‌జీవో సంబురాలు

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:



రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన సందర్భంగా సంబురాలు జరపాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం హైదరాబాద్ పిలుపు మేరకు శుక్రవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐడీవోసీ కలెక్టరేట్‌లో సంబురాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను ఇటు ఉద్యోగులకు, అటు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవంతం చేసిన సందర్భంగా కలెక్టర్‌కు, అదనపు కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరబాబు, నర్సయ్య, ఇమ్రాన్ పాషా, ఉష, ఎం.ఉష, రాణి, సోమయ్య, విజయలక్ష్మీ, జానిమియా, ప్రకాష్, నాగాపావని, సాధు, రాంబాబు, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పంటపొలాలను పరిశీలించిన ఏడీఏ





చంద్రుగొండ, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:
అశ్వారావుపేట వ్యవసాయ సంచాలకులు అఫ్జల్ బేగం చంద్రుగొండ మండలంలో శుక్రవారం మిచౌంగ్ తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. చంద్రుగొండ పరిధిలోని మూడు క్లస్టర్లు గానుగపాడు, చంద్రుగొండ, పోకలగూడెంలో తుఫాన్ ప్రభావిత పంటల రైతులతో మాట్లాడారు. కింద పడిన వరిపంటను పైకి లేపి కట్టుకోవాలని, రెండు మూడు నీళ్లలో ఉన్న వరి పంటపై ఉప్పు కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో జి.వినయ్, ఏఈవోలు సాయిభాను, విజయ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## శ్రీ చండిక అమ్మవారికి బంగారు పుస్తెలు సమర్పణ

పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :
పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చండికా అమ్మవారికి సుమారు 14గ్రాముల బంగారు పుస్తెలను ఆలయ ఉప ప్రధానార్చకులు దేవగిరి లక్ష్మన్న కుటుంబ సభ్యులు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. శ్రీ చండీ అమ్మవారికి సమర్పించిన బంగారు పుస్తెలు విలువ సుమారు రూ.82వేల విలువ ఉంటుందన్నారు. శ్రీసూక్త విధానేనా పూజచేసి అమ్మవారికి అలంకరించినట్లు ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కొత్త సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు

### దివ్యాంగురాలికి మొదటి ఉద్యోగం ఇవ్వడం పట్ల హర్షం



కొత్తగూడెం, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుండపనేని సతీష్ అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజలు, వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని, గడిచిన పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమం పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి చూపడంతో ఈ ఎన్నికల్లో దివ్యాంగులు ఆ పార్టీకి బుద్ధి చెప్పారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు దివ్యాంగులను పట్టించుకోలేదని, ఆసరా పెన్షన్లు మాత్రమే ఇచ్చి విద్య, ఉపాధి లాంటి మౌలిక అంశాలను వికలాంగులకు దూరం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల సంక్షేమం కోసం ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని హామీని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందని, వికలాంగులపై జరుగుతున్న అవమానాలు, అన్యాయాలు, వివక్షత అరికట్టేందుకు ప్రత్యేక చట్టం పటిష్టంగా అమలు చేసే విధంగా కొత్తగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలలో భాగంగా మరుగుజ్జు వికలాంగురాలు అయిన రజినికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగం ఇస్తామని ఇచ్చినటువంటి హామీలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి ఉద్యోగం రజినికి అందిస్తూ సీఎం సంతకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో కూడా వికలాంగుల సంక్షేమం కోసం ఇదే విధమైన కృషి చేయాలని ఆకాంక్షించారు.

## సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను తిరిగి చెల్లింపు రియంబర్స్‌మెంట్ చేయాలి

### 12వ తేదీన సవరణ సకాలంలో ఏర్పాటు బీఎంఎస్‌తోనే సాధ్యం
### ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్

కొత్తగూడెం, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:
సింగరేణి కార్మికుల ఆదాయపు పన్ను తిరిగి చెల్లింపు రియంబర్స్‌మెంట్ చేయాలని, 12వ తేదీన సవరణ సకాలంలో ఏర్పాటు బీఎంఎస్‌తోనే సాధ్యమని ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మెయిన్‌వర్క్‌షాప్‌లో బీఎంఎస్ సమావేశాన్ని కార్పోరేట్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… తెలంగాణ రాష్ట్ర ఖజానాకు సింగరేణి సంస్థ నుంచి రూ.500 వేల కోట్ల రాయల్టీ ట్యాక్స్ చెల్లిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఉద్యోగులకు ఆదాయపు పన్ను తిరిగి రీయంబర్స్‌మెంట్ చేయాలని కోరారు. 11వ వేతన కమిటీ జేబీసీసీఐ ఏర్పాటు కాదని కొన్ని కార్మిక సంఘాల నాయకులు దుష్ప్రచారం చేస్తూ కార్మికులను భయాందోళనకు గురి చేస్తే బీఎంఎస్ ఖచ్చితంగా సాధిస్తామని చెప్పి ఎంతో ఒర్పుతో బీఎంఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఇతర సంఘాలను కలుపుకొని సమ్మె లేకుండా ఉత్పత్తికి నష్టం జరగకుండా, కార్మికులు వేతనం నష్టపోకుండా 19 శాతం మినిమం గ్యారెంటీ బెనిఫిట్, 25 శాతం అలవెన్సు పై పెరుగుదలతో చారిత్రాత్మకమైన ఒప్పందం సాధించామని సగర్వంగా విన్నవించుకుంటున్నామన్నారు. కార్మికులకు మరింత న్యాయం జరగాలన్నా, హక్కులు సాధించాలన్నా బీఎంఎస్‌తోనే సాధ్యమని, గుర్తింపు ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, నరేంద్రబాబు, సంగం చందర్, బి.రాంసింగ్, మోహన్, అల్లి ప్రకాష్‌రావు, శ్రీధర్‌లు పాల్గొన్నారు.





## అనారోగ్యంతో వృద్ధురాలు ఆత్మహత్య

పాల్వంచ క్రైం, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:
పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ రాంనగర్ కాలనీకి చెందిన మహిపతి కళావతి (65) అనే వృద్ధురాలు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి… మహిపతి కళావతి గత కొన్ని రోజుల నుంచి కాళ్లకు సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. ఎన్ని సార్లు ఆస్పత్రుల్లో చూపించినా కానీ నయం కాకపోవడంతో మనోవేదనకు గురైంది. గురువారం రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తుండగా పాత పాల్వంచలోని చింతలచెర్వులో దూకి ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారు జామున కుటుంబ సభ్యులు ఇంట్లో చూడగా ఎక్కడా కనిపించకపోవడంతో పరిసరాలు, బంధుమిత్రులను సంప్రదించారు. చింతలచెరువు కట్టపై వాకింగ్ చేయడానికి వచ్చిన స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతురాలి భర్త రామారావు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## మనకు విద్యార్థులే వీఐపీలు : ప్రభుదయాళ్




కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:
పాఠశాల స్థాయి విద్యారంగంలో విద్యార్థులే ముఖ్యులు (వీఐపీలు) అంటు, ప్రాథమిక దశలోనే వారి విద్యా పునాదులను పటిష్ఠ పరుస్తూ వారి అంతర్గత నైపుణ్యాలను పెంపొందించేలా నిరంతరం కృషి జరగాలని కొత్తగూడెం నోడల్ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ కోరారు. రామవరం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని విద్యాపరంగా పలు విషయాలనే విశ్లేషించారు.

పాఠశాల నిర్వాహణలో సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ సూచనలను విధిగా అమలు పర్చాలన్నారు. గ్రంథాలయ పుస్తకాలను వినియోగించాలని విద్యార్థి విద్యాపర సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తొలిమెట్టు, ఉన్నతి విద్యా కార్యక్రమాలను, పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. విద్యారంగంలో విద్యార్థులే వీఐపీలు కావున అభ్యున్నతికై కృషి చేయాలని కోరారు. సమాజ అభివృద్ధిలో విద్యే కీలకం అని విశ్లేషించారు.

## కోతకు గురైన పాములేరు వాగుకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు డిమాండ్

**ములకలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని మాధారం సమీపంలో పాములేరు బ్రిడ్జి దగ్గర పాములేరు వాగు పొంగి ప్రవహించడం వల్ల రోడ్డు కోతకు గురై ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని, కోతకు గురైన ప్రాంతంలో పాములేరు వాగుకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అ న్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలో తుపాను కారణంగా దెబ్బతిన్న రహదారులను నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. నిత్యం రద్దీగా ఉంటూ తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు సరుకులు రవాణా చేసే వేలాదిమంది ప్రజలను చేరవేసే ప్రధాన రహదారిగా ఉన్న రోడ్డుకు రక్షణగా బ్రిడ్జిని ఆనుకుని గోడ నిర్మించడం ద్వారా రోడ్డు కోతకు గురికాదని, అధికారులు తక్షణమే స్పందించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు వూకంటి రవికుమార్, చనగాని వినోద్, సురేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## నూతన ప్రభుత్వానికి ఆటోయూనియన్ అభినందనలు



ములకలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ బాధ్యులు శుక్రవారం ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. నూతన ప్రభుత్వంలో సీఎంగా రేవంత్‌రెడ్డి, మంత్రులుగా జిల్లా నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అశ్వారావుపేట, ములుగు ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, ధనసరి సీతక్కలు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ప్రజల తీర్పుకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రజాసమస్యలు తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి పరిష్కారానికి కృషిచేస్తుందని తమకు నమ్మకం ఉందని వారు నూతన ప్రభుత్వ పాలకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గిరి, జాని, మాన్‌సింగ్, రంగ, ఖలీల్, శ్రీను, పండు, షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు సురభి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలు ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు

**-నేటి నుండే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం**

**-మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్**





**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 2గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని దీనికి జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డీవో అలివేలు ముఖ్య అతిధిలుగా హాజరవుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా టిఎస్‌ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి బస్సులలో కిలోమీటర్లతో సంబంధం లేకుండా ఉచితంగా ప్రయాణించ వచ్చొన్నారు. వారి గుర్తింపు కొరకు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఆవులుగేదలు రోడ్లపై సంచరిస్తే కఠిన చర్యలు

**మరిపెడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**



ఆవులు, గేదలు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తే వాటి యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆవులు, గేదలు రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై సంచరించడంతో వాహనదారులకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. వాహనాలు పశువులను ఢీకొట్టిన సంఘటనలో పశువులతోపాటు వాహనదారులు గాయాలు పాలు కావడంతోపాటు మృతిచెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పశువుల యజమానులు పశువులను ఇంటి వద్దనే నియంత్రించుకోవాలన్నారు. లేనియెడల అట్టి పశువులను గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ మురళీకృష్ణ, సిబ్బంది హస్సర్, ఏకలవ్య, నారాయణ, పాష తదితరులు ఉన్నారు.

## తొలిమెట్టును సమర్థవంతంగా నిర్వహించాలి

**కేసముద్రంరూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కోట కనకయ్య కోరారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కనీస అభ్యసన సామర్ధ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులందరు ప్రతి రోజు క్రమంతప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్‌కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో సీఆర్‌పి నేరెళ్ల పద్మతో పాటు కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:** 2024లో పవిత్ర హజ్‌యాత్రకు వెళ్లే ముస్లింలు తమ వివరాలను ఈ నెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తమ పాస్‌పోర్టు ఫోటో, ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్‌తో వెబ్‌సైట్‌లో ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 70 ఏళ్లు పైబడిన వారికి డ్రా ద్వారా కాకుండా నేరుగానే హజ్ యాత్రకు ఎంపిక చేస్తారని, మిగిలిన వారికి మాత్రం డ్రా ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. ఇతర సమాచారం కోసం 8520860785 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## పంటలను పరిశీలించిన అధికారులు

**చంద్రుగొండ, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో తడిసిపోయిన పంటలను వనయవసాయ అధికారులు పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో రెండు రోజుల నరుంచి నీటిలో ఉన్న వరి పనలను, రైతులు ఏడీఏకు చూపించారు. రైతులు పంట నూర్పిడి పద్దతి అవలంభించాలని, ఆయిల్‌ఫాం పంటను సాగు చేసుకుంవాలని, ఆయిల్‌పాం సాగు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను వివరించారు. ఏ మేరకు పంటలు నష్టపోయాయో పూర్తిస్థాయిలో నివేదిక తయారు చేయాలని ఏఈవోలను ఏడీఏ అఫ్జల్ బేగం ఆదేశించారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

**మహబూబాబాద్‌రూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సాబాది రమణారెడ్డి తన తల్లిదండ్రులు సాబాది వెంకన్న-మంజుల చేతుల మీదుగా రూ.25వేల విలువైన ప్రింటర్‌ను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు సహకారం అందించడంలో దాతలు ముందుకు రావాలన్నారు. విద్యాకమిటీ చైర్మన్ పోతుగంటి చిరంజీవి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో, పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర ఎంతో విలువైందని దాతల నుండి వనరులు సమకూర్చడానికి పూర్వ విద్యార్థుల్ని ఏకం చేసి పాఠశాల అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.ఉప్పలయ్య, కాసం శ్రీనివాసరావు, వి.తిరుపతి, డి.శిబారాణి, ఏ.నతీష్‌కుమార్, ఒ.రూనీ, ఈ.వెంకటేశ్వర్లు, టి.వనజశ్రీధర్, ఏ.కవిత, జ్యోతి పాల్గొన్నారు.



# అంగన్వాడీ టాయిలెట్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం,డిసెంబర్ 08, ప్రభాతవార్త :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన అంగన్వాడీ టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల పరిషత్ అభివృదద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పనుల పురోగతిపూ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడులూ జిల్లాలో 114 అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణానికి రూ. 46 లక్షల 42 వేల 710లు మెటీరియల్ కాంపోనెంట్ క్రింద అడ్వాన్స్ గా విడుదల చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 15 లోగా పనుల పూర్తికి ఎంపీడీఓ లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ టాయిలెట్ లో రన్నింగ్ వాటర్,వెంటిలేషన్, లైటన ఏర్పాటు ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్




కనెక్షన్ లేనిచోట వెంటనే కనెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అంగన్వాడీ లకు భవనాలు లేనిచోట దగ్గర్లోని పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటుచేసేలా చూడాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులకు సంబందించి విడుదల అయిన మొత్తం డ్రా చేసి, సంబంధిత ఏజెన్సీలకు చెల్లించి, మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి అంగన్వాడీ చిల్డ్రన్ ఫ్రెండ్లీ గా ఉండాలని, ప్రజలు తమ పిల్లలను అంగన్వాడీ లకు పంపే విధంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిడబ్ల్యూఓ సుమ, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత, అదనపు డి ఆర్డీవో శిరీష, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:**
జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరచారీ (స్కౌట్స్ జిల్లా చీఫ్ కమీషనర్) సమక్షంలో ఈ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... విద్యార్థులు స్కౌట్ అండ్ గైడ్ శిక్షణలు పొంది మంచి క్రమశిక్షణను పెంపొందించుకోవాలని, దాని కోసం స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా సెక్రటరీగా ముత్తెబోయిన శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా భారతమాత, కోశాధికారిగా వరలక్ష్మి, జిల్లా కమీషనర్గా ఆనంద్కుమార్, మాధవరావు, చలపతి, లక్ష్మిరెడ్డి, ట్రైనింగ్ కమీషనర్లు పీవై రమణ రాగేంద్ర, సమ్మయ్య, కొడాలి జగదీశ్వర్రావు, అమృతను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ జీసీడీవో అలివేలు మంగతాయారు, డిస్ట్రిక్ట్ అదనపు కో ఆర్డినేటర్లు సతీష్కుమార్, జిల్లా వివిధ ప్రాంతాల నుంచి స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లు, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు యూసఫ్, అబ్రహాం, బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఆకస్మికంగా సందర్శన చేశారు. ఈ సందర్శనలో భాగంగా కొత్తగా ఆశ్రమ పాఠశాలో అమలు చేస్తున్న వేదిక్ మథ్స్ తరగతులను పరిశీలించారు. విద్యార్థులు వేద గణితం నేర్చుకుంటున్న విధానాలను విద్యార్థులతో సంభాసించి సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలోని ఇద్దరు గణిత ఉపాధ్యాయులు తరగతి గదులలో బోధన కార్యక్రమంలో కాకుండా వేరే స్టాఫ్ రూంలో ఉంటాన్ని గమనించి ఆ ఇద్దరు ఉపాధ్యాయులను తీవ్రంగా మందలించారు. ఉపాధ్యాయులందరూ టైమ్ టేబుల్ ప్రకారం తమకు కేటాయించిన తరగతులలో బోధన చేయకుండా వేరే పనులలో ఉన్నచో తీవ్రమైన విషయంగా భావించి తగు చర్యలు తీసుకోబడునని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు ఏ.కృష్ణను పాఠశాలను చక్కగా నిర్వహించి విద్యార్థులందరూ 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (టీడబ్ల్యూ) పి.మనెమ్మ పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

### -పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మిచౌంగ్ తుఫాన్ బాధిత రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహాన్ని త్వరితగతిన చెల్లించాలని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. మండల పరిధిలోని బండిరేవు, పెద్దనల్లబెల్లి గ్రామాల్లో పర్యటించి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టం కలిగిందని, చేతికి అందివచ్చిన పంట నీటి పాలు అయ్యిందని, ప్రభుత్వ యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్ష, కార్యదర్శులు అన్నె



సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, స్థానిక రైతులు పొగాకు నర్సింహారావు, కొమ్ము వెంకటేశ్వరరావు, తంత్రపల్లి జోగేశ్వరరావు, పిట్టా శ్రీనివాసరావు, యలగందుల రంగయ్య, సర్పంచ్లు మట్టా వెంకటేశ్వరరావు, సోడె జ్యోతి, నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో గోల్‌మెడల్ సాధించిన భద్రాచలం ఏజెన్సీ వాసి

### -అభినందించిన ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**
భద్రాచలం ఏజెన్సీకు చెందిన కురసం మోహన్ కృష్ణ 10వ తరగతి ఏహెచ్ఎస్ చీపురుగూడెం చదువుతున్న నవంబర్ 28 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు బెంగళూరు, కర్ణాటక రాష్ట్రంలో జరిగిన సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన మోహన్ కృష్ణను ఐటీడీఏ ప్రాజెక్ట్



ఆఫీసర్ పత్రిక్ జైన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మరియమ్మ, ఏపీఓ డేవిడ్ రాజ్, క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, దమ్మపేట ఏటీడీఓ చంద్రమోహన్, ఏసీఎంఓ రమణయ్య, పాఠశాల పిడిఏఎస్ఓకే వెంకటనారాయణ, విద్యార్థి తండ్రి కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8 :**



రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీ ఛైర్మన్ చందా లింగయ్య దొర, మా జీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్‌కుమార్, ఆవులల సర్వేశ్వరరావు, తోలెం నాగేశ్వరరావు, తాళ్లూరి చక్రవర్తి, బెల్లంకొండ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రాష్ట్రస్థాయి అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత రాష్ట్రస్థాయి అవార్డుల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులైన వారు ఉత్తమ ఉద్యోగి, ఉత్తమ స్వయం ఉద్యోగి, ఉత్తమ వ్యక్తిగత సామాజిక కార్యకర్త ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ సంస్థ ఉత్తమ యజమాని, ఉత్తమ శాఖ, ఉత్తమ దివ్యాంగ సాంస్కృతిక కార్యక్రమం విభాగాల్లో అవార్డుల కోసం పురుషులు, స్త్రీలు వేరువేరుగా ఉంటాయని, అర్హులైన వారు ఈ నెల 10వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## స్కాలర్షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 – ప్రభాతవార్త:**
సౌదీ అరేబియాలోని కింగ్ అబుల్ అజీజ్ యూనివర్సిటీ 2024 విద్యా సంవత్సరానికి గాను మైనార్టీ విద్యార్థులకు పూర్తి నిధులతో స్కాలర్షిప్ ఇవ్వనుంది. ఈ మేరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాల్లో మాస్టర్, పీహెచ్, డిగ్రీ ప్రోగ్రాం కోర్సులు కొనసాగించడానికి ఈ స్కాలర్షిప్‌లు విద్యార్థులకు ఉపయోగపడతాయని, ఈ నెల 28వ తేదీన ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

# విద్య ఏకీకృత డాటాను పూరించే ప్రక్రియను చేపట్టాలి

**విద్యాశాఖ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**





**ఖమ్మం, డిసెంబర్ 08, ప్రభాతవార్త :** విద్య కోసం ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థలో డాటాను పూరించే ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రిన్సిపాళ్ళు, మండల విద్యాధికారులతో విద్యకు సంబంధించి ఏకీకృత సమాచర వ్యవస్థ ( యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) డాటా నమోదుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల స్థితిగతులు, విద్యార్థుల, ఉపాధ్యాయుల సమాచారం పై ప్రతి సంవత్సరం ఏకీకృత జిల్లా సమాచార వ్యవస్థలో సమాచారం నయోదుకు సంబంధిత పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ డాటా నమోదుతో జిల్లాలోని విద్యా వ్యవస్థ పూర్తిగా తెలుస్తుందన్నారు. మౌళిక సదుపాయాల విషయంలో ఎన్ని పాఠశాలల్లో ఏ విధమైన సౌకర్యాలు ఉన్నవి, ఇంకా ఏమేం సౌకర్యాలు చేయాల్సి ఉన్నది తెలుస్తుందన్నారు. విద్యార్థుల సమాచారం సేకరణతో జిల్లాలో ఎంతమంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయింది తెలుస్తుందన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థుల సర్వే చేపట్టాలని, హాజరు పట్టికలు పరిశీలించి, గైర్హాజరు విద్యార్థులు వేరే పాఠశాలల్లో చేరింది లేక చదువు మానేసింది వివరాలు సేకరించాలన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నది, తరగతి గదులు, టాయిలెట్లు, ల్యాబ్, టీచింగ్ ఎయిడ్స్, క్రీడా మైదానాలు, క్రీడల కిట్ల అందుబాటు, ప్రహారీ గోడలు, డిజిటల్ తరగతులు తదితర అన్ని విషయాల సమాచారం పొందుపర్చాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల ఆవరణలోనే వుండేలా చూడాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సమాచారం విషయమై చర్యలు తీసుకోవాలని, మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండల విద్యాధికారులు 25 శాతం, జిల్లా విద్యాధికారి 10 శాతం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ 5 శాతం, ఆర్డీవోలు 100 శాతం పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. పాఠశాలల సదుపాయాలు మెరుగుపర్చుకోవడానికి ఇది మంచి అవకాశమని, డాటా ప్రాపర్ గా ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా డ్రై డాటా క్యాప్చర్ ఫార్మేట్ పై అధికారులు, ప్రిన్సిపాళ్లకు అవగాహన కల్పించారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి సుమ,జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి రవిబాబు, ఆర్డీవోలు, ప్రిన్సిపాళ్లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.






## కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**కలెక్టరేట్ లో పిచ్చి మొక్కలను తొలగించిన ఉద్యోగులు**

**ఖమ్మం,డిసెంబర్ 08, ప్రభాతవార్త :** కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ ఆవరణలో అధికారులు, సిబ్బంది చేపట్టిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ఆవరణలో కలుపు మొక్కలు, పిచ్చి మొక్కల తొలగింపు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి తన కార్యలయం లోపల, వెలుపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పని ప్రదేశాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉంచడంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడి, పనిపై ఆసక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. మనం పనిచేసే ప్రదేశాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, మనం ఎక్కువ సమయం వుడే కార్యాలయాన్ని అలాగే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, మైనింగ్ శాఖ అధికారి సంజయ్, వ్యవసాయ శాఖ ఏడిలు సరిత, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శాస్త్రి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌కు దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన అధికారులు

**పినపాక, డిసెంబర్ 08, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరి, మిరప, పత్తి పంటలను వ్యవసాయ శాఖాధికారులు శుక్రవారం పరిశీలించారు. మండల పరిధిలోని పోట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పత్తి, వరి పొలాలను, నష్టపోయి ఇబ్బంది పడుతున్న రైతుల గురించి వ్యవసాయ అధికారులకు సర్పంచ్ కళ్యాణి వివరించారు. గత ప్రభుత్వం కొంతమంది రైతులకు సంబంధించి పంటలకు బీమా కల్పించినట్టు తెలిపారని అన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులలో పంట బీమా కలిగిన అర్హత ఉన్న రైతులకు అధికారులు సంబంధిత బీమా కంపెనీ నుంచి పరిహారం ఇప్పించాలని మిగిలిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని సూచించారు. అనంతరం సర్పంచ్ కళ్యాణి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న పంటలను పరిశీలించి రైతుల వివరాలు సేకరించి పరిహార నిమిత్తం ప్రభుత్వానికి సిఫారసు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, స్థానిక రైతులు కృష్ణ, శేరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలి

**ఎంపిఓ వెంకటేశ్వరరావు**

**పినపాక, డిసెంబర్ 08, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలోని ప్రతిరోజు సిబ్బంది సేకరించిన తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డులకు ట్రాక్టర్ సాయంతో తరలించాలని, పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి ఎంపిఓ వెంకటేశ్వరరావు ఆదేశించారు. పలు గ్రామ పంచాయతీలో శుక్రవారం పర్యటించిన ఎంపిఓ వెంకటేశ్వరరావు దుగినేపల్లి, పాతరెడ్డిపాలెం, చెగర్సాల, జానంపేట పంచాయతీ పరిధిలోని డంపింగ్ యార్డులను పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. పంచాయతీలోని వీధుల్లో, ఇండ్లలోని చెత్తను సిబ్బంది పంచాయతీ ట్రాక్టర్ల సాయంతో సిబ్బంది డంపింగ్ యార్డులకు తరలించి తడి, పొడిచెత్తను వేర్వేరు చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, తుఫాన్ కారణంగా వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో బ్లీచింగ్ కార్యక్రమాలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు సిబ్బందిని ఆదేశించారు.

# డెంగ్యూ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**వైద్య అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,డిసెంబర్ 08, ప్రభాతవార్త :** పరీక్షలు పెంచి, డెంగ్యూ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో డెంగ్యూ నియంత్రణా చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఈ సంవత్సరం 1 జనవరి నుండి ఇప్పటి వరకు 27771 పరీక్షలు చేపట్టగా, 505 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు అన్నారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 120, గ్రామీణ ప్రాంతాల్లో 385 కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. గత మూడు వారాల్లో 62 పాజిటివ్ కేసులు నమోదు కాగా, ఇందులో జిల్లాకు చెందిన వారు 40 మంది ఉండగా, ఇతర ప్రాంతాల వారు 22 మంది ఉన్నారన్నారు. పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో పకడ్బందీగా డ్రై డే కార్యాచరణ చేపట్టాలన్నారు.100 మీటర్ల పరిధిలో యాంటీ లార్వా ద్రావణాల పిచికారీ, నివాసితుల నమూనాలు సేకరించి, పరీక్షలు చేపట్టడం చేయాలన్నారు. పరీక్షా కిట్లు, మందులు అన్ని సరిపోను అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలల్లో, వసతి గృహాలోలన భోజనం తయారీదార్లు,వడ్డించే వారు, పానీపూరి, తినుబండారాలు అమ్మే వీధి వ్యాపారులు, హోటళ్లలో ఆహారం తయారీ, వడ్డించే వారందరికీ టైఫాయిడ్ పరీక్షలు చేయాలన్నారు. పరీక్షలు చేపట్టి, నెగెటివ్ వచ్చిన షాపుల్లో టైఫాయిడ్ రహిత షాపు అనే స్టిక్కర్లు అంటించాలన్నారు. అధికారులు ప్రతి శుక్రవారం డ్రై డే లో పాల్గొనాలని, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ అన్నారు. సబ్ సెంటర్ ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్ రాజేశ్వర రావు, జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారి హరి కిషన్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమీషనర్ మల్లీశ్వరి, అధికారులు పాల్గొన్నారు.




## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ గర్భగుడికి దర్వాజ ప్రతిష్టాపన



**అశ్వాపురం,డిసెంబర్08,ప్రభాతవార్త.**

మండలపరిధిలోని మొండికుంటలో నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణంలో ప్రముఖ ఘట్టమైన గర్భగుడికి శుక్రవారం వేదపండితులచే దర్వాజ ప్రతిష్టాపన చేశారు.ఈ సందర్భంగా దర్వాజ దాతలు గంగిరెడ్డి రాజమోహన్‌రెడ్డి–శ్రీలత దంపతులు ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు తండోప తండాలుగా హాజరైనారు.భక్తులకు ఆలయ నిర్మాణ కమిటిసభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి మేడవరపు సుధీర్ మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి గ్రామపెద్దలు జాలె రామకృష్ణారెడ్డి ఎడ్ల ప్రతాపరెడ్డి వల్లభనేని వసంతరావు కాసరబాద శ్రీను పాటి మన్మధరెడ్డి పాటి వెంకటరెడ్డి పగడాల వెంకటరెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన జనగామ కాంగ్రెస్‌నాయకులు

**జనగామ, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

నూతనంగా ఏర్పా టైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం వేమళ్ల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని జనగామకు చెందిన నియోజకవర్గ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మినుకూరి మహేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బత్తిని శ్రీశైలం తదితరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేసినట్లు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకవెళ్లుతుందన్నారు. సోనియా, రాహుల్ ప్రవేశ పెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తామని, జనగామ జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేవిధంగా కృషిచేస్తామని వారు తెలిపారు.

## ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చడం అభినందనీయం

**జనగామ టౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చడం అభినందనీయం అని బీసీ సంక్షేమసంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు సిద్ధం శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యత లు స్వీకరించిన రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ సంఘం జనగామ పట్టణ అధ్యక్షుడిగా శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబాపూలే పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, రాష్ట్రంలోని ప్రజల అబి.వృద్ధికి మహాత్మా జ్యోతి బాపూలే భవన్ వేదిక కావాలని కోరకుంటు న్నామన్నారు. అనేకమార్లు బీసీ ఉద్యమాలలో రేవంత్‌రెడ్డికి బీసీ సమ స్యలపట్ల పూర్తి అవ గాహన ఉందని, త్వర లోనే రాష్ట్రంలోని వెనుక బడిన తరగతుల సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన టీబీజీకేఎస్ నేతలు



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8:**

తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని తన నివాసంలో మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బ్రాంచి నేతలు కలిసినట్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్‌రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజి, సీహెచ్‌వి రెడ్డి, బానోత్ కృష్ణ, నాగేల్లి వెంకటేశ్వర్లు, రాజేష్, హాజీజ్, విక్రమ్, మురళి, కృష్ణ, ఖాదర్‌లు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో హెల్త్ క్యాంపు



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8 :**

మండల కేంద్రంలోని బాలాజీ నగర్‌లో ఎంజీపీటీబీసీ బాలికల హాస్టల్ నందు మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థులకు డాక్టర్ వివకుమార్ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరన పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, పార్వతి, రవి, శ్రీకాంత్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం హర్షణీయం

**బచ్చన్నపేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

ఎన్నికలముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యాంరటీలపై సీఎం రేవంత్‌రెడ్డి తొలిసంతకం చేశారని, అందులో భాగంగానే ఈనెల 9న ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి పదిలక్షలు పెంచడం హర్షణీయం అని బచ్చన్నపేట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి ఆరుగ్యారంటీలలో భాగంగా రెండు గ్యారంటీలు అమలు చేశారని, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వారు తెలిపారు. మరో నాలుగు గ్యారంటీలను సీఎం రేవంత్‌రెడ్డి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారన్నారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన మరుక్షణంలోనే ఇచ్చిన హామీలలో రెండు హామీలు నెరవేర్చడం కాంగ్రెస్‌పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్‌పార్టీని ఆదరించి ఆశీర్వదించి ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేసిన తెలంగాణ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలియచేశారు.



## నూతన టీడీపీ ఆఫీస్ ప్రారంభం



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8:**

మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు నూతనంగా పినపాక నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఎన్టీఆర్ ఆశయాల కోసం, చంద్రబాబును ప్రపంచ పటంలో చూపేందుకు శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర , పినపాక నియోజకవర్గ. మణుగూరు మండల టీడీపీ నాయకులు పసునూరి సీతమ్మ, చందా మధు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పసునూరి కృష్ణ, ధర్మరాజు శంకర్, మేదరమెట్ల నాగేశ్వరరావు, చిర్రా రవి, పురిటి విజయలక్ష్మీ, మడి శాంతమ్మ, సరిత, అనసూయ, కల్యాణి, హాసీనా కలమ్మ, చారి, రమేష్, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్టు భోజనాలు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 8 :**

మణుగూరు, అశ్వాపురం మండలాల్లో ధానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం 100 మంది వృద్దులకు ,ఆనాథలు, నిరుపేదలకు భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ గంటా రాధ మాట్లాడుతూ ప్రతి రోజు నిరుపేదలకు, వృద్దులకు, ఆనాథలకు భోజనాలు పంపిణీ చేస్తున్నట్లు, అన్నారం గ్రామంలో ట్రస్టు సభ్యులు వంటలు తయారు చేస్తున్నట్లు, తమకు కొంతమంది దాతలు సహకారం అందిస్తున్నారని, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**పాలకుర్తి, డిసెంబరు 8 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని బీఆర్ఎస్‌పార్టీ మండల కార్యాలయంలో దివ్యాంగుల వేడుకలు చేశారు. ఈ దినోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కేక్ కట్‌చేసి దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో తమ హక్కుల సాధనకు దివ్యాంగులుజరిపే పోరాటాలకు బీఆర్ఎస్ పార్టీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, మల్లంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పోశాల వెంకన్న, దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దిండిగాల వెంకన్న, మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజుల మధు, నాయకులు కునుసోతు రెడ్యానాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిలుకర శ్రీనివాస్, చిట్యాల సంధ్యారాణి, గాదరి శోభ, శివరాత్రి స్వర్ణ, గండికోట రాజు, నారగోని యాకయ్య, శివరాత్రి వెంకటేశ్, పెంకటోజు కుమారస్వామి పాల్గొన్నారు.



# హరిసింగ్‌ను చూసి బిఆర్ఎస్‌కు ఓటు వేయ్యలేదు : మడత వెంకట్‌గౌడ్

## నియోజకవర్గ అభివృద్ధి కోసం కనకయ్యకు సహకరిస్తాం



ఇల్లందు,అర్బన్,డిసెంబర్8, ప్రబాతవార్త:

మాజీ ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ అతి ఉత్స హం,పార్టీ విషయంలో,ఎన్నికల్లో అతి జోక్య మూలన బిఆర్ఎస్‌కు ఓట్లు పడలేదని బిఆర్ఎస్ సీనియర్‌నాయకుడు,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగ శుక్రవారం వారి కార్యాయలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ,గెలిచే సీటును కేవలం హరిసింగ్ ఒంటెద్దు పోకడ మూలనే ఓడిపోయ్యామన్నారు.నవంబర్ 28తేది వరకు గెలుపు బిఆర్ఎస్ వైపు ఉందని అరోజు సాయంత్రం నుంచి హరిసింగ్ వ్యవహారశైలితో నాయకులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులుఆసహనానికి,ఆగ్రహానికి గురయ్యరన్నారు.అధికాపార్టీలో ఉండి పోలింగ్ ఏజెంట్స్‌ను పెట్టుకోలేని దుస్థితిలోకి నెట్టివేశారన్నారు.ఇంతటి దారుణమైన పరిస్థితిరాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేదన్నారు.ముమ్మటికి హరిసింగ్ హరిప్రియ ఓటమికి కారకుడైయ్యారని ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ ఉనికి లేకుండా చేసేలావ్యవహరించారన్నారు.ఏది ఏమైన తాము పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామన్నారు.ఇదిఇలా ఉండగ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోరం కనకయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ,రాష్టంలో అధికారపార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారని దీంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## 12న దివ్యాంగులకు క్రీడాపోటీలు

మహబూబాబాద్,డిసెంబర్8,ప్రభాతవార్త

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక ఎన్.టి.ఆర్ స్టేడియంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10-16సంవత్సరాల వయస్సు గలవారికి, సీనియర్ విభాగంలో 17-35సంవత్సరాల వారికి రన్నింగ్, షాట్‌పుట్, చెస్, జావిలింగ్ పోటీలు బాలబాలికలకు విడివిడిగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9642174243నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్8,ప్రభాతవార్త

మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లాపరిషత్ పాఠశాలకు గణిత ఉపాధ్యాయుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి చొరవతో పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సాబాది రమణారెడ్డి తన తల్లిదండ్రులు సాబాది వెంకన్న-మంజుల చేతుల మీదుగా రూ.25వేల విలువైన ప్రింటర్‌ను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కొరకు సహకారం అందించడంలో దాతలు ముందుకు రావాలన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్ పోతుగంటి చిరంజీవి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో, పాఠశాల అభివృద్ధిలో దాతల పాత్ర ఎంతో విలువైందని దాతల నుండి వనరులు సమకూర్చడానికి పూర్వ విద్యార్థుల్ని ఏకం చేసి పాఠశాల అభివృద్ధిలో తోడ్పాటు అందిస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డిని అభినందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.ఉప్పలయ్య, కాసం శ్రీనివాసరావు, వి.తిరుపతి, డి.శిబారాణి, ఏ.సతీష్‌కుమార్, ఓ.ఝాన్సీ, ఈ.వెంకటేశ్వర్లు, టి.వనజశ్రీధర్, ఏ.కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 11న కురవి ఆలయంలో లక్ష బిల్వార్చన

కురవి,డిసెంబర్8,ప్రభాతవార్త

కురవి మండలకేంద్రంలోని భద్రకాళిసమేతవీరభద్రస్వామి ఆలయంలో ప్రతి కార్తీకమాసం చివరివారంలో నిర్వహించే లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఈవో సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలెలిపారు. ఈ నెల 11న హైద్రాబాద్ వాస్తు శాస్త్రీ పొందాల సందీప్ దంపతుల ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్‌శర్మ, రమేష్, శ్రీనివాసులు, విజయ్, పుణ్యమూర్తి రవితేజ, అభిలాష్, ఆలయ సిబ్బంది రవి, జితేందర్, జగన్ తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

### -మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్8,ప్రభాతవార్త



నూతన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్‌లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 2గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని దీనికి జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డివో అలివేలు ముఖ్య అతిధిలుగా హాజరవుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఉన్న మహిళలు వయస్సుతో సంబంధం లేకుండా టిఎస్ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటి బస్సులలో కిలోమీటర్లతో సంబంధం లేకుండా ఉచితంగా ప్రయాణించ వచ్చాన్నారు. వారి గుర్తింపు కొరకు ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు



కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతనంగా ప్రజాప్రభుత్వంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. కేసముద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలు దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తున్నదన్నారు.శనివారంనుంచి మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం ప్రారంబించిదన్నారు. ప్రధానంగా ఆరు గ్యారంటీ పథకాల అమలుకు సిఎం తొలిసంతకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షమని నిరూపించారన్నారు. ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన నాయకులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ పిసిసి సభ్యుడు దస్రునాయక్, మైనారిటీసెల్ రాష్ట్ర కన్వీనర్ యాకుబ్‌పాషా, నాయకులు పొలెపాక నాగరాజు, చందు, శ్రీనివాస్, వెంకన్న, ప్రవీణ్, సమ్మిగౌడ్, బి వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.




## పంట నష్టంపై మండల కేంద్రంలో ఎన్డీ ప్రదర్శన



ఇల్లందు,అర్బన్,డిసెంబర్8, ప్రబాతవార్త:

తుఫాను మూలన పంట నష్టపోయిన రైతులతో కలిసి మండల కేంద్రాల్లో ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఎన్డీ రాష్ట్ర నాయకుడు ఆవూనూరి మధు తెలిపారు. ఈ మేరకు వారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,ఆకాలంగ మిచాంగ్ తుఫాన్ రూపంలో తీవ్రంగ నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల కొత్త ప్రభుత్వం అదుకోవాలని ఎన్డీ,ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పోలారం,మర్రిగూడెం పంచాయతీల్లో పంటనష్టపోయిన ప్రాంతాలను వారు పరిశీలించారు.ఆరుగాలంపండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో మిచాంగ్ మింగివేసిందన్నారు. కుప్పలు కొట్టి కల్లాలో ఉన్న వరి,కొత దశలోఉన్న మిర్చి,తదితర పంటలుతీవ్రంగ నష్టంపోయ్యాయన్నారు.ఈ రైతాందన్ని ప్రభుత్వం అదుకోవాలన్నారు.పంటనష్టపోయిన రైతులకు వరికి రూ.30 వేలు,,మొక్కజోననకు రూ.20వేలు,,పత్తికి రూ.30,మిర్చికి ఎకరాకు రూ 50వేలు,కూరగాయల సాగురైతుకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో తుపాకుల నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు,కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవులు,గేదెలు రోడ్లపై సంచరిస్తే కఠిన చర్యలు

మరిపెడ,డిసెంబర్8,ప్రభాతవార్త



ఆవులు, గేదలు రోడ్లపై విచ్చలవిడిగా సంచరిస్తే వాటి యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆవులు,గేదేలు రాత్రి పగలు అనే తేడా లేకుండా రోడ్లపై సంచరించడంతో వాహనదారులకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. వాహనాలు పశువులను ఢీకొట్టిన సంఘటనలో పశువులతోపాటు వాహనదారులు గాయాలు పాలు కావడంతోపాటు మృతిచెందిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. పశువుల యజమానులు పశువులను ఇంటి వద్దనే నియంత్రించుకోవాలన్నారు. లేనియెడల అట్టి పశువులను గోషాలకు తరలిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ మురళికృష్ణ, సిబ్బంది హస్సర్, ఏకలవ్య, నారాయణ, పాష ఉన్నారు.

## ఘనంగా అయ్యప్పరెడ్డి జన్మదిన వేడుకలు

మహబూబాబాద్,డిసెంబర్8,ప్రభాతవార్త



ల్లా యూత అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక డిసిసి పార్టీ కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయ్యప్పరెడ్డి 32వ జన్మదినోత్సవం సందర్భంగా సూరనేని రాము ఆధ్వర్యంలో ఈ సంబరాలు జరిగాయి. ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత శిఖరాలను అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల కమలేందర్, యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ రాజేష్‌నాయక్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ భాస్కర్, వంశీ, దిలీప్, మల్లేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు చేపల చెరువుకు గండి

### కొట్టుకుపోయిన చేప పిల్లలు గిరిజన మహిళ రైతు కుటుంబం ఆవేదన

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:* మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భారీగా పంటలు నష్టపోవడంతో రైతులకు కన్నీటిని మిగిల్చింది. ఇదే కోవలో మండలంలో ఓ గిరిజన మహిళ రైతుకు చెందిన చేపల చెరువుకు గండి పడటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మల్లాయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాటినాగులగుంపుకు చెందిన నారం నాగమ్మ తన కున్న 3 ఎకరాల్లో చేపల చెరువులో ఇటీవలే



15వేల చేప పిల్లలను వేసి పెంచుతుంది. కాగా బంగాళ ఖాతంలో ఏర్పడ్ల మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షాలు పడటంతో సమీపంలో ఓ చెరువుకు గండి పడటంతో ఆ నీటి ఉధృతి చేపల చెరువు మీద పడింది. దీంతో సామర్థ్యానికి మించి వరద ప్రవాహం చేపల చెరువు మీద పడటంతో చెరువు కట్ట తెగి చేపలు కొట్టుకుపోయాయి. దీంతో తనకు రూ.2లక్షల



రూపాయలు నష్టం వాటిల్లిందని బాధిత మహిళ రైతు ఆవేదన చెందుతుంది. వడ్డీకి నగదు తెచ్చుకొని చేప పిల్లలను కొని చెరువులో వేశామని తీరా తుఫాన్ మా ఆశలపై నీళ్ళు జల్లిందని తాము తీవ్రంగా నష్టపోయామని ఆ కుటుంభం కన్నీరు మున్నీరు అవుతుంది.

# తడచిన ధాన్యాన్ని పరిశీలించిన మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:* తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలకు మండలంలో నష్టపోయిన పంటలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని జమ్మిగూడెం గ్రామంలో తడచిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అదే విధంగా ఇసుక మేటలు వేసిన పొలాలను, నేలవాలిన పంటలను సందర్శించారు. అధికారులతో మాట్లాడి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా



చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, సోయం వీరభద్రం, రాజమోహన్‌రెడ్డి, సర్పంచ్



నారం రాజశేఖర్, గుడవర్తి వెంకటేశ్వరావు, పైడి వెంకటేశ్వరావు, దారా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో వారంతపు అన్నదానం

దమ్మపేట రూరల్,డిశంబర్ 08 ప్రభాతవార్త : స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం వందలమంది భక్తులకు ఆలయకమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రరావు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు.దానిలో భాగంగానే కార్తీకమాసం ఏకాదశి పర్వదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి భక్తులు గంటల సమయం క్యూలో ఉండి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మందలపల్లి ,దమ్మపేట రహదారి మధ్యలో ఆలయం ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ కనబరచ టంలో కొందరు నిస్సాహాయంగా ఉన్నారని ఆవేధన చెందారు. అటువంటి విషయాన్ని మనసులో ఎవరూ ఉంచుకోకుండా ఆలయ అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మొదటగా 100మందితో



ప్రారంభించబడిన ఈ వారంతపు అన్నదాన కార్యక్రమము దశలవారీగా పెరుగుతూ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయానికి స్థిరంగా ఆదాయవనరులు లేవని, దాతల సహకారంతో ప్రతి శుక్రవారం ఎంతో ఖర్చుతో కూడిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కేవలం కార్తీక మాసం లోనే కాకుండా నిత్యం ఈ కార్యక్రమాలను నిర్వ హించేలా కృషి చేస్తున్నామని, అందుకు కమిటీ సభ్యులు తో పాటుగా గ్రామస్థులు, అయ్యప్ప స్వామి భక్తులు సహకారం చేస్తున్నందులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# గాయిత్రీ ఆశ్రమంలో చండీయాగం

*దమ్మపేట రూరల్,డిశంబర్ 08 ప్రభాతవార్త :* స్థానిక గాయిత్రీ ఆశ్రమంలో శుక్రవారం అరుణాచలేశ్వర స్వామి వారి చండీయాగం భక్తి ప్రవత్తులతో జరిపారు. అరునాచలేశ్వర స్వామి వారి 9వ వార్షికోత్సవం సందర్భంగా చండీ హోమము,రుద్రాభిషేకము,అనంతరం భక్తులకు మహాఅన్నదానం న్విహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు ప్రేమ్ సుస్థిర మూర్తీజీ తెలిపారు. లోక కళ్యాణార్థం చేసే ఈ పూజా కార్యక్రమాలను ఆచార్య యువ పండితులు కామవరపు పూజన్ శర్మ చేత జరుపబడినట్లు మూర్తీజీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## వాసవి దేవాలయంలో భగవద్గీత పారాయణం



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:* మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం ఏకాదశి పర్వదినాన్ని పురష్కరించుకొని అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంకుమ పూజలు, అలంకరణలు జరిపారు. కాగా భక్తులు అమ్మవారి సన్నిధిలో భగవద్గీత పారాయణం చేశారు.

## ప్రతీ రైతుకు నష్టపరిహారం అందజేయాలి



*అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 8 ప్రభాతవార్త* అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతీ రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంధా, అఖిల భారత ప్రగతి శీల, వ్యవసాయ, రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రజాపంధా కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాన్ మండలంలో రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో వరి, మొక్కజొన్న, వేరుశనగ, అరటి, కాకర తదితర రైతులు తీవ్రంగా నష్టపోయారని కావున అధికారులు వెంటనే సర్వేచేసి రైతులకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశల వారీగా ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి ప్రభాకర్, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*అశ్వారావుపేట అర్బన్, 8 ప్రభాతవార్త:* నేడు అనగా శనివారం అశ్వారావుపేటలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎడిఇ బి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అశ్వారావుపేటలో 33/11 కెవి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల నేపథ్యంలో ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకూ సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

## ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 08, ప్రభాతవార్త :*



దమ్మపేట మండలం, అప్పారావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కారుమంచి రవి ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ రవి కుమార్‌ను శుక్రవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కారు మంచి శ్రీకాంత్, బుద్దా రామకృష్ణ, బేతి తిరుపతిరావు, సిద్దన చలపతిరావు, సోయం శేషు, కారం పోతురాజు తదితరులున్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి ఆదుకోవాలి

## -విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి

## -రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, బ్రహ్మంగారి దేవాలయ ఛైర్మన్ తుమ్మోజు



కారేపల్లి,డిసెంబర్ 08, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్పోరేషన్ కు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు కేటాయించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి నూతన ప్రభుత్వానికి విన్నవించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయ ప్రాంగణంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ ప్రభుత్వ హయాంలో విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ కు నిధులు కేటాయించారని అటుతరాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పోరేషన్‌ను పట్టించుకోలేదన్నారు.తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనైనా విశ్వబ్రాహ్మలణులకు సముచిత స్థానం కల్పించి కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని కోరారు. అనాది నుండి విశ్వకర్మలు అభివృద్ధికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వాలు విస్మరించడం వల్లనే ఈ పరిస్థితులు దాపూరించాయని ప్రస్తుత ప్రభుత్వమైనా పంచకర్మల కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తొలుత నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులందరికి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేములూరి కోటాచారి, అనంతారపు వెంకటాచారి, అద్దంకి వీరభద్రాచారి, పోలోజు రామాచారి, అనంతోజు లక్ష్మణాచారి, గుండోజు కృష్ణయ్యచారి, కల్లూరి నాగాచారి, తంగేళ్లపల్లి వెంకటేశ్వర చారి, పోలోజు నరసయ్యచారి, మోడీపల్లి వాసు చారి, పోలోజు ఉపేంద్ర చారి, ప్రముఖ టీవీ మెకానిక్ ఉపేంద్రచారి, శ్రీరామోజు రామాచారి, జానకి రామయ్య, మోతుకూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నేతలు



కారేపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త :

తెలంగాణ డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని బట్టి విక్రమార్క వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ డిసిసి అధ్యక్షుడు వడ్డమూడి దుర్గాప్రసాద్ ను మండల కాంగ్రెస్ నేతలు శుక్రవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అజ్మీర్ నరేష్ నాయక్ మల్లెల నాగేశ్వరరావు గుగులోతు శ్రీను నాయక్ సింగరేణి సర్పంచ్ ఏ ప్రవంతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు కలిసి మండలంలో అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు ఇల్లందు వయా కారేపల్లి ద్వారా హైదరాబాదుకు బస్ సర్వీసులు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ లోతు ఈశ్వరి నందరాజు వీర ప్రతాప్ టోనీ జ్యోతిర్మయి మల్లెల కోటి సైదులు బిందె రమేష్ రమేష్ మజీద్ భాషా షేరు ఆదర ల ఉపేందర్ తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో అయ్యప్పల నగర సంకీర్తన

కారేపల్లి, డిసెంబర్ 08, ప్రభాతవార్త :

కారేపల్లిలో అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పలు మండల దీక్ష ముగింపు దశకు చేరుకున్న తరుణంలో ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇరుముడిని పురస్కరించుకోని నగర సంకీర్తన సాగించారు. ప్రమిద దీపాలతో అయ్యప్ప భజన చేస్తూ కారేపల్లి వీధులను ఊరేగింపు చేశారు. అంతకు ముందు సాయిమందిరంలోని అయ్యప్ప పీఠం స్వాములు గణపతి హోమంను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగసాయిశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్, కేతిమళ్ల శ్రీను, తేజావత్ శంకర్, సంగు సాయి, పాలిక శ్రీను తదదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ వితరణ




వైరా,డిసెంబర్08,ప్రభాతవార్త:

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు వుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం పెళ్లిరోజు జరుపుకుంటున్న లయన్ జాలా పుల్లారావు, మహాలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వైరాకి చెందిన సిటిమోరే పద్మలతకు కుట్టు మిషన్ అందించారు. ఈ సందర్భంగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించారు. పేద మహిళలను ఆర్థికంగా ఆదుకోవడంలో గ్రేట్ విజన్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, ఆర్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి డాక్టర్ శ్రీధర్‌గౌడ్, తోటకూర శ్రీకాంత్,గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి



గంగారం, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో గురువారం ఎంసిపిఐ నాయకుడు సువర్ణపాక పుల్లయ్య 32వ వర్ధంతిని ఎంపిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య స్మారకస్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పుల్లయ్య తన రాజకీయ జీవితంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, సువర్ణపాక కాంతారావు, కాంగ్రెస్‌పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం, సర్పంచ్ మద్దెల సాంబయ్య, సయ్యద్, ధనసరి సారయ్య, సువర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, చెరుకుల కాంతారావు పాల్గొన్నారు.

## తొలిమెట్టును సమర్థవంతంగా నిర్వహించాలి

కేసముద్రంరూరల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త

పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం కోట కనకయ్య కోరారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులందరు ప్రతి రోజు క్రమంతప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్‌కాంప్లెక్స్ కార్యదర్శి గోపాల శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుక



గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త

మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి జన్మదినవేడుకను యూత్ కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ప్రధాన కార్యదర్శి నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, కంకటి ముత్యేశ్వర్‌గౌడ్, అర్రెం వీరస్వామి, హెచ్చు శివ, కిషన్, సురేష్, రాజు, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎలను ప్రభుత్వం ఆదుకోవాలి

కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త



నాలుగుమాసాలుగా వేతనాలు లేకుండా విధులు నిర్వహి స్తున్న విఆర్ఎలను ప్రభుత్వం ఆదుకోవాలని విఆర్ఎల జిల్లా జెఎసి మాజీ చైర్మన్ బెజ్జం భరత్‌కుమార్, సెక్రెటరీ జనరల్ శ్రీనివాస్‌లు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లోని జ్యోతిరావుపూలే ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. వేతనాలు లేక కుటుంబ పోషణ భారమై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. తమ సమ్మెకాలపు 80 రోజుల వేతనాలను కూడా ఇచ్చి విఆర్ఎల కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేసారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

వైరా,డిసెంబర్08,ప్రభాతవార్త:

నేడు వైరా టౌన్ ఫీడర్1లోని 11కెవి లైన్ మరమ్మత్తులు, చెట్టు కటింగ్ పనులు నేపధ్యంలో టౌన్ ఫీడర్1 పరిధిలోని బంక్ కాలనీ, బోడేపూడి కాలనీ, సుందరయ్యనగర్, గాంధిచౌక్, సత్రం బజార్,పాతతండా ప్రాంతాలకు ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని వైరా విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. కావున ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కామేపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ 78వ,పుట్టినరోజు వేడుకలను శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు.నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీక దీపారాధన



రాజాపేట ప్రభాతవార్త:
ఏకాదశి పర్వదినం కార్తీక మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తులు సామూహిక దీపారాధన నిర్వహించారు. వేకువజామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో తులసి, ఉసిరి, బిల్వదలాల చెట్ల వద్ద దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాళ్ల శేఖర్, బెజుగం శ్రీనివాసులు, పెద్ది సంతోష్ కుమార్, ఆడెపు శేఖర్, బీరు శ్రీనివాసులు, ఉప్పల రమేష్, వి.శ్రీమాన్, పి.రామ్‌చరణ్, పి.సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవాలను విజవంతం చేయాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త
తెలంగాణ సాధనకు కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధి జన్మదిన వేడుకలు అదే విధంగా నూతనంగా ఎన్నికైన శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నిర్వహిస్తున్న ఘనమైన వేడుకలను నేడు నార్కట్‌పల్లి బస్టాండ్ వద్ద నిర్వహించనున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోమటిరెడ్డి సోదరుల అభిమానులు, వేముల వీరేశం అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నార్కట్‌పల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు.

## ఘనంగా వాసవీ మాత పూజలు



నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త
కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్‌లో గల ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీశ్రీ వాసవీమాత అమ్మవారికి మండల ఆర్యవైశ్య మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్య అభిషేకములు, పట్టువస్త్రాలంకరణ, కనకాభిషేకములు, నిర్వహించిన అనంతరం వాసవీ చరిత్ర పారాయణము, సహస్రనామ పారాయణము, భజనలు నిర్వహించి అమ్మవారిని స్థుతించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఉద్యోగులకు అండగా ఉంటా

ములుగు, డిసెంబర్ 8, ప్రభాతవార్త :
టీఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు అన్నారు. టీఎన్జీవోస్ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాల్ నాయక్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ములుగులో పోలు రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎన్జీవోస్ ఉద్యోగులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఉద్యోగులు సంఘటితంగా ఉండాలని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సంక్షేమానికి మన వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర



తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త
మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం తల్లాడ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. పట్టణానికి చెందిన వైరా జట్పీటీసి నంబూరి కనకదుర్గ భర్త లక్ష్మీనారాయణ ఇటీవల గుండె పోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్న గుజ్జు శ్రీరామమూర్తి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, దూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, గుండ్ల వెంకటి, గుండ్ల నాగయ్య, తేళ్ళూరి రఘు, సంఘసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



కల్లూరు, డిసెంబర్ 08, ప్రభాతవార్త
మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు ఏసిపి రామానుజం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవవరపు అభిలాష్, మచ్చ వెంకటేశ్వరరావు, దిరిశాల నరసింహారావు, మర్సకట్ల బాలరాజు, వెంకటరెడ్డి, బండి వీరబాబు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:
భద్రాచలం నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.1లక్ష నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఊరేగింపు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామంలోని అయ్యప్ప స్వామి మాలధార ధరించిన స్వాములందరూ స్థానిక రామాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామివారిని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఆలయ అర్చకులు మురళి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా అయ్యప్ప నామ స్మరణతో ఊరేగింపు చేశారు.

# సత్తుపల్లి వార్త

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త
మీఛౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పినపాక, వెంకటాపురం, కేశవాపురం గ్రామాలలో ఆయన పర్యటించి పత్తి, మిర్చి, వరి తదితర పంటల నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల తుఫాన్‌తో మండలంలో పంటలన్ని సర్వనాశనం అయ్యాయని ప్రభుత్వాలు స్పందించి సర్వే చేయించి పంట నష్టం ఎకరానికి రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, మోహిద్దీన్ పాషా, టి. వీరయ్య, పి. లక్ష్మణ్, రాణి, రాధా, అనిల్, నరేష్, శ్రీను, అనసూయ, ప్రమీల, నాగమణి, లక్ష్మి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలను కలిసిన మారెళ్ళ

తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త



నూతనంగా రోడ్లు భవనాల శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకరాం చేసిన తుమ్మల నాగేశ్వరరావును మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు కలిశారు. శుక్రవారం హైద్రాబాద్‌లోని మంత్రి తుమ్మల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మరలా అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లో సస్యశ్యామల చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తనకున్న సంబంధాలు, పరిచయాలతో తల్లాడ మండలాన్ని, అన్నారుగూడెం గ్రామాన్ని మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అభివృద్ధిచేస్తానని తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు తప్పకుండా రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలి



తల్లాడ, డిసెంబర్ 08, ప్రభాతవార్త
గర్భిణీ స్త్రీలు తప్పకుండా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. శుక్రవారం ఆయన తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ గర్భిణీలు వైద్యపరీక్షలు చేయించుకోవడం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలున్నా వెంటనే వాటికి తగిన చికిత్స చేయటం వలన తల్లి బిడ్డల ఆరోగ్యం మంచిగా ఉంటుందన్నారు. గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రినందు తప్పకుండా నార్మల్ డెలివరీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, మేరమ్మ, వసంతకుమారి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో వేల ఎకరాల్లో మిర్చి ప్రతి వరి పంటలకు నష్టం





**తిరుమలాయపాలెం ప్రభాతవార్త :**
ఇటీవల ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీభత్సం సృష్టించిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా ఆస్తి పంట నష్టం వాటిల్లింది తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు బీరోలు మేడిదిపల్లి ఏలు వారి గూడెం దమ్మాయిగూడెం పాతర్లపాడు కాకరవాయి బచ్చోడు పలు గ్రామాల్లో పంటల కు తీవ్రంగా నష్టం వాటిల్లింది పిండిప్రోలు గ్రామానికి చెందిన గోకినపల్లి ఉపేందర్ తనకున్న ఎకరం 30 గుంటల భూమితో పాటు నాలుగు ఎకరాల భూమి కౌలుకి తీసుకోని మిర్చి పంట సాగు చేయగా పెట్టుబడి నిమిత్తం ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున నాలుగు ఎకరాలకు 4 లక్షల 60 వేల రూపాయల అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టగా అకాల వర్షంతో మిర్చి పంట మొత్తం నేల వాలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో పంట నేలరాటంతో అప్పు తెచ్చి పెట్టిన పెట్టుబడి తీర్చలేని స్థితిలో ఉన్నానని ప్రభుత్వం ఆదుకోకపోతే పురుగల మందు శరణ్యం అంటూ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతీరమరెడ్డి వినతి పత్రం అందించారు. మండల పరిధిలోని వేల ఎకరాల్లో మిర్చ్య ప్రతి వరి మొదలగు పంటలు సన్న చిన్న కారు రైతులు పంటలు సాగు చేయటంతో పంటలు చేతికొస్తే సమయంలో అకాల వర్షం రావటం వలన పంటలు తడిసి ముద్దాయి రైతే తీవ్రంగా నష్టపోయారు వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని వివిధ రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

# రఘునాధపురంలో ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో మర్కుకు శ్రీ యతివర భావానంద భారతి స్వామివారి అనుగ్రహంతో శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో పాండురంగ ఆశ్రమం కేంద్రంగా శతకోటి హరే రామ నామ జప యజ్ఞం పురస్కరించుకొని గ్రామ గ్రామానికి జరుగుతున్న ఏకాదశి నగర సంకీర్తనలు భాగంగా రఘునాధపురం భగవత్ సేవా సమాజం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కార్తీక మాసం బహుళ పక్షం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి రామాలయం ప్రధాన వీధుల గుండా శివాలయం వరకు శివాలయం నుండి చిన్న గౌరాయపల్లి ప్రధాన వీధుల గుండా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ సంకీర్తన చేయడం జరిగింది. భగవద్ భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అద్భుతంగా హరే రామ నామ నగర సంకీర్తన నిర్వహించి భగవన్నామం ప్రచారం గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలక లక్ష్మీనారాయణ దంపతులు, వల్లకటి బాబురావు, సామల భాస్కర్, బొద్దుల వెంకటేశం, బింగి శివరాజ్, కటకం సంతోష్, చేన్న బాల సిద్ధులు, కటకం శ్రీనివాస్, బెజగం ఆత్మలింగం, బిజ్జాల ఈశ్వర్, ఉప్పల రమేష్, చెట్లపల్లి శ్రీధర్, దుడుక బాలాజీ, బింగి అశోక్, రేగొండ వెంకటేశం, చిప్ప సుదర్శన్, మహేశ్వరం చంద్రమౌళి, బిజ్జాల నరసింహులు, బొమ్మ వెంకటేశం, బల్ల వివేక్, కొండ సురేష్, బొడ్డు పాండరి, బల్ల నాగభూషణం, ఆడెపు శివ, చేన్న నరసింహులు, లోక శ్రీనివాస్, సామల గౌతమ కృష్ణ, సామల రమేష్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలను గుర్తించడం అభినందనీయం



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**
1969 తెలంగాణ సాయుధ పోరాట ఆమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించడం అభినందనీయమని, తెలంగాణ సాయుధ పోరాట సంఘం అధ్యక్షులు సిపిఐఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు బొమ్మ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపేందుకు సూర్యాపేట నుండి హైద్రాబాదుకు వెళ్తూ నార్కట్‌పల్లి దుర్గా హోటల్‌లో ఆగి 1969 సాయుధ తెలంగాణ పోరాటం దళ అధ్యక్షునిగా పని చేసిన దేవరశెట్టి మధుసూధన్, శారదాంబ దంపతుల చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో గత ప్రభుత్వాలు అమరుల త్యాగాలను గుర్తించి నెలకి రూ.25వేల రూపాయల పెన్షన్ ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము కుటుంబానికి ఆదుకోవడానికి రూ.25లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించడం హర్షదాయకమని చెప్పారు.ప్రమాణస్వీకారం రోజు 250 మంది తెలంగాణ సాయుధ పోరాట పోరాట యోధుల కుటుంబ సభ్యులను ఆహ్వానించడం శుభపరిణామమని అన్నారు.రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మొదటగా హైద్రాబాదులోని గన్‌పార్క్ దగ్గర అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం నూతన బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేయునట్లు చెప్పారు.త్వరలోనే సాయుధ తెలంగాణ పోరాట యోధుల కుటుంబ సభ్యులచే రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అభినందన సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయుధ పోరాట సభ్యులు దేవత్ కిషన్ నాయక్, చేను పెద్దయ్య, కొత్త ఉరువయ్య, మిరియాల మధుసూధన్, నాసిని నరసింహారావు, చామల జగదీష్, బత్తుల కలమ్మ, బంధు రుద్రమ్మ, బెత్తం భద్రమ్మ, దేవరశెట్టి నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో శుక్రవారం సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత మెడికల్ క్యాంపు మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఎండి, చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని రఘునాధపురం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగు తుంది. ఈ క్యాంపులో ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు చేసి ఉచితంగానే డాక్టర్ సంప్రదింపులు జరుగుతాయి. ఆ తరువాత వారికి సంబంధించిన మోకాళ్ళ నొప్పులకు, నడుము నొప్పులు, దగ్గు, దమ్ము, జ్వరం, ఆయాసం, తలనొప్పి, ఆకలి లేకపోవడం, సర్ది, దురద, బలానికి మందులు, చిన్న పిల్లలకి, రక్తం తక్కువగా ఉన్న వారికి మందులు ఇంకా తదితర మందులు కూడా ఉచితంగా ఇస్తారని, ఇంకా ఎవరికైనా ఏమైనా రక్త పరీక్షలు, ఎక్స్రేలు, స్కానింగ్‌లు బలానికి మందులు, సి.టీ మెదడు, మోకాళ్ళకు, నడుముకి ఎంఆర్ఐ స్కానింగ్‌లు, ఆపరేషన్‌లు ఉన్న కూడా వారిని ఎంపిక చేసి ఆసుపత్రికి తీసుకెళ్ళి ఉచితంగానే చేస్తారని డాక్టర్‌ల క్యాంప్ బృందం వారు తెలిపారు. కావున అందరూ ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ గ్రామప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# నెలనెల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**
అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్దానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని ఆయన చెప్పారు. వైద్య శిభిరంలో చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, ఎస్‌కే.హస్నద్‌బాబా (ఎంబిబిఎస్), డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసన్) రోగులకు వైద్య సేవలు అందిస్తారని ఆయన చెప్పారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని వచ్చే వారికి వెంటనే మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, లేని యెడల ఉదయం ఆరు గంటలకే వైద్య శిభిరంకు రోగులు వచ్చి షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 94900 98225, లేదా 9949592544లలో సంద్రించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకన్న, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# పాదయాత్ర చేస్తున్న బస్సు డ్రైవర్‌కు కాంగ్రేస్ నేతల సన్మానం

**నేలకొండపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చినందుకు గాను మొక్క



తీర్చుకునేందకు ఖమ్మం నుంచి శ్రీశైలంకు పాదయాత్ర చేస్తూ మార్గమద్యలో శుక్రవారం నేలకొండపల్లి గ్రామంకు వచ్చిన బస్సు డ్రైవర్ కాంసాని లింగయ్యయాదవ్‌కు కాంగ్రేస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే శ్రీశైలంకు పాదయాత్రగా నడిచి వస్తానని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన కాంసాని లింగయ్యయాదవ్ మెక్కుకున్నాడు. దీంతో రాష్ట్రంలో కాంగ్రేస్ అధికారంలోకి రావడమే కాక ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు కావడంతో తన మొక్కును తీర్చుకునేందుకు బస్సు డ్రైవర్ కాంసాని లింగయ్యయాదవ్ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో భాగంగా నేలకొండపల్లికి వచ్చిన బస్సు డ్రైవర్ కాంసాని లింగయ్యయాదవ్‌కు కాంగ్రేస్ పాలేరు నియోజకవర్గం ఏబ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వాగతం పలికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, రామచంద్రాపురం పిఏసిఎస్ అధ్యక్షుడు గూడవల్లి రామబ్రహ్మం, మండల కాంగ్రేస్ నాయకులు రేగూరి హనుమంతరావు, కొమ్మూరి నరేష్, గుండు మహేష్, చట్టు శ్రీను, బద్రి, అనంతు సత్యనారాయణ, గాజుల వెంకన్న, చిన్నపొంగు క్రాంతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ ఆఫర్ సస్పెండ్ చేసిన హైకోర్టు

**ఆయిల్‌ఫెడ్‌కి న్యాయ సంకటం**

**అధిక ధర కోడ్‌చేసిన వారు మళ్ళీ యుటర్న్**

**చైర్మెన్ కంచర్ల రాజీనామా**

**అదే బాటలో సీనియర్లు కూడానా ?**

**సమాఖ్య నిర్ణయాలపై రైతులు ఆగ్రహం**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో సంక్షోభం తారాస్థాయికి చేరుకుంటున్నది. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సమాఖ్య పిలిచిన టెండర్‌లో "ఎల్-1" గా నిలిచిన జాఫ్రో కంపెనీకి టెండర్ ఉత్తర్వులు ఇవ్వకుండా., 22.11.2023 తేదీన అధిక ధరకు కోడ్‌చేసిన వారికి అనుకూలంగా ఇచ్చిన "ఎక్సెప్టెన్సీ అప్రూవల్" ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం "తాత్కాలికంగా సస్పెండ్" చేయడంతో ఫెడరేషన్ న్యాయసంకటంలో చిక్కుకున్నది. ఎల్-1 గా నిలిచిన వారు రూ.100కోట్ల చిల్లరకు పనులు చేస్తామంటే., ఎల్-2 లో ఉన్నవారు రూ.114 కోట్లన్నారు. తీరా టెండర్ ఓపెన్ చేశాక ఎల్-1 గా రూ.114కోట్లకు ముందుకు వచ్చినవారు "తూచ్..మేం కూడా రూ.100కోట్లే" అంటూ ప్లేటు తిప్పడంతో సమస్య మొదలయింది. ఎల్-1 కంపెనీ దీనిపై ఇంతకుముందే హైకోర్టుని ఆశ్రయించగా దశలవారీ "స్టేటస్‌కో" విధించిన సంగతి తెలిసిందే. ఐతే ఓపక్క ఈ తంతు సాగుతుండగానే 22.11.2023 తేదీన "ఎల్-2" వారు తామూ తక్కువకి చేస్తామని ఇచ్చిన ఆఫర్ లెటర్ ఆధారంగా ఆయిల్‌ఫెడ్‌వారు ఏక్సెప్టెన్సీ అప్రూవల్ ఇచ్చేశారు. దీనిపై ఎల్-1 కంపెనీ తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. పారదర్శకత లేని టెక్నికల్ ఎవాల్యూషన్ పేరుతో తాము తక్కువకి కోడ్‌చేసినా తమకు 65 పాయింట్లు., ఎల్-2 కి 65.42 ఇవ్వడం సరికాదని, పైగా టెండర్ ఓపెన్ అయినతరువాత ఈవిధంగా యూటర్న్ న్యాయబద్ధం కాదంటూ "రిట్‌పిటిషన్ నెంబర్: 33168/2023 ద్వారా" మొరపెట్టుకున్నారు. దీనిపై న్యాయస్థానం స్పందించింది. ఈ 22.11.2023 తేదీనాటి ఆయిల్‌ఫెడ్ అప్రూవల్ ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ 15.12.2023 తేదీకి తదుపరి విచారణకోసం వాయిదా వేసి ప్రతివాదులకు నోటీస్ లు జారీ చేశారు. దీంతో టిఎస్ ఆయిల్‌ఫెడ్ గొంతులో పచ్చివెలక్కాయ పడిందనే విమర్శ రైతులనుంచే వ్యక్తమవుతున్నది. ఓపక్కన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పాత యంత్రాంగం ఒకరొకరుగా తప్పుకోవాల్సిన పరిస్థితులు అనివార్యం కాగా., ఛైర్మెన్ కంచర్ల.రామకృష్ణారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం తన పదవికి రాజీనామా చేశారు. మిగిలిన కొన్ని కీలక స్థానాలు కూడా కదులుతాయా లేదా ఇంకేదైనా ఉందా అనే దాన్ని రైతాంగం నిశితంగా గమనిస్తున్నది. నవంబర్ మాసంలో అందరూ ఎలక్షన్ హడావిడిలో ఉన్నప్పుడు ఈ సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ టెండర్ తంతు ఓపట్టాన తెగని-ముడిపడని స్థితికి చేరుకున్నది. ఈ క్రమంలో రైతుసంఘ నాయకులు తుంబూరు.మహేశ్వరరెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు ఈ పర్యవసానాలపై పెదవి విరుస్తున్నారు. తాజా హైకోర్టు తాత్కాలిక సస్పెన్షన్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయినా టెండర్‌ని "ఫలానా వారికే ఇవ్వాలనే మొండిపట్టుదల వెనుక ఆంతర్యమేంటో తేలాలని" ఆయన విమర్శించారు. ఎల్-1 లో నిలిచిన వారు వారెవరయినా న్యాయబద్ధంగా ఉంటే వారి వెంటనే రైతాంగం నిలబడుతుందని రెడ్డి వివరించారు. ఈ విషయంలో ఫెడరేషన్ ఉద్యోగుల ఇంట్రస్ట్ అనవసరమని పేరువెల్లడించేందుకు ఇష్టపడని అనేకమంది రైతులు కూడా హితవు పలుకుతున్నారు.

# 108 కోట్ల శ్రీరామనామ లిఖిత పుస్తకాలతో శోభాయాత్ర

**-రాముడు నడయాడిన స్థలంలో శోభాయాత్ర చేయడం మా పూర్వజన్మసుకృతం -డా.కృష్ణచైతన్యస్వామి**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



శ్రీ నృసింహ సేవా వాహిని వారి ఆధ్వర్యంలో జరుగుతున్న గో గోవింద కల్ప వృక్షం నరసింహ సాలగ్రామ ఆశ్రమం ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం 108 కోట్ల శ్రీరామ నామ లిఖిత పుస్తకాలతో అంగరంగ వైభవంగా భద్రాద్రి పురవీధులు పులకించిపోయేలా శ్రీ రామ భజనలతో డప్పునృత్యాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. రాముడు నడయాడిని ఈ పుణ్యభూమిలో రామ నామాన్ని లిఖించి శ్రీ రామనామ కోటి జప యజ్ఞంగా 108 కోట్ల రామనామ లిఖిత పుస్తకాలతో ఇంత గొప్పగా శోభాయాత్ర చేయడం మా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అలానే కల్పవృక్ష నరసింహమూర్తికి పట్టన ప్రముఖులు రవి ఇంజనీరింగ్ వారు ఎనివాస్, జ్యోత్స్న దేవి దంపతులు ఆభరణాలు అందజేశారు. ఐఎస్‌డీఎస్ రీజినల్ డైరెక్టర్ శ్రీనివాసరావు కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తిని దర్శించి నరసింహ సేవా వాహిని చేస్తున్న సేవలను కొనియాడారు. నిజంగా ఇంతటి మహత్తర కార్యక్రమంలో ఎంతోమంది సుదూర ప్రాంతాల నుంచి రావడం రామ తత్వాన్ని హైందవ ధర్మ ఖ్యాతిని లోకానికి చాటి చెప్పడానికి మేము చేస్తున్న ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవడం ఎంతో ఆనందదాయకమని స్వామీజి అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన నృసింహ సేవా వాహిని బృందాన్ని పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి, ఐఎస్‌డిఎస్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, నృసింహ భక్త కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




# గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (స్పెషల్ జడ్జి ఎన్‌డీపీఎస్ యాక్టు) ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు తమ సిబ్బందితో 23.02.2021న భద్రాచలం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు హైదరాబాద్‌లో అమ్ముకొని అధిక లాభాలకు అమ్ముదామని విశాఖపట్నంకు చెందిన కొర్రా రవి, కిల్లో భగవాన్, కొర్రా రాజారావు, వంగి బాలమ్మ, కొర్ర దారాబాబు, హైదరాబాద్‌కు చెందిన నర్సింగ్‌లు 28 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. పోలీసులు పట్టుకొని అప్పటి సీఐ స్వామికి ఫిర్యాదు చేయగా ఆయన కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో నలుగురు సాక్షుల విచారణ అనంతరం రవి, రాజారావు, బాలమ్మలపై నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.లక్ష చొప్పున జరిమానా విధించారు. భగవాన్, నరినసంగ్‌లు పరారీలో ఉన్నారు. కొర్రా దారాబాబుపై నేరం రుజువు కాలేదని కేసు కొట్టి వేస్తూ తీర్పు చెప్పారు.

# ఆలిండియా సైనరిక్ స్కూల్‌లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరంలో ఆలిండియా సైనిక్ స్కూల్‌లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఈ పాఠశాలలో చదివిన బాల, బాలికలకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఇండియన్ నేవీ అకాడమీలలో చేరే విధంగా శిక్షణ ఇస్తారని అన్నారు. ఆలిండియా సైనిక్ స్కూల్‌లో ఇంగ్లీష్ మీడియా, సీబీఎస్ సిలబస్‌లో 6వ తరగతి, 9వ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష 2024 జనవరి21వ తేదీన ఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. సైనిక్ స్కూల్ విజయనగరి జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో ఆరవ తగరతిలో చేరబోవు విద్యార్థులకు 31.3.2024 నాటికి 10-12 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని ఖాళీలను అనుసరించి సీట్లు కేటాయిస్తారని చెప్పారు. 9వ తరగతిలో చేరే బాలబాలికలు 31.3.2024 నాటికి 13-15 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఎనిమిదో తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులకు రూ.650, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.500 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలని అన్నారు. ధరఖాస్తులు, ఫీజు ఆన్‌లైన్ ద్వారా సమర్పించేందుకు ఈ నెల 16వ తేదీ వరకు అవకాశం ఉందని చెప్పారు.



# వర్షానికి కూలిన ఇల్లు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్8ః

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరాయిగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు సపక నాగమణి అనే నిరుపేద మహిళ ఇల్లు కూలింది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఇల్లు కూలి పోవడంతో పక్కన ఉన్న వారు తల్లి, బిడ్లను క్షేమంగా బయటకు తీసుకువచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. మండల తహాసీల్దార్. మణుగూరు మున్సిపల్ కమీషనర్‌లు వర్షంతో కూలిన ఇంటిని పరిశీలించి నిరుపేద మహిళలను ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం అందజేసి అదుకోవాలని, కొత్తగా ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, మణుగూరు పట్టణ కార్యదర్శి బీరా రమేష్ శుక్రవారం కోరారు.

# 30న జాతీయ లోక్ అదాలత్



కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 8 - ప్రభాతవార్త:

ఈ నెల 30వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్, మనోవర్తి, కుటుంబ తగాదాలు, మోటారు వాహన ప్రమాద కేసులు, ఈ పెట్టి చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బ్యాంకు, టెలిఫోన్ ప్రీ లిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని అన్నారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరు పక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు సమయం ఆదా అవుతుందని అన్నారు.

